## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ(జత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బిన(స్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 4 సంచిక 05

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

31 జనవరి 2019, 24 జమాది ఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 31 సులహ్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلِ اللّٰھُمَّ مٰلِکَ الْمُلْکِ تُؤْتِی الْمُلْکَ مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْکَ مِمَّنْ تَشَآءُ ۫ وَتُعِزُّ مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ ؕ بِیَدِکَ الْخَیْرُ ؕ

నీవు ఇట్లనుము: " ఓ నా అల్లాహ్! సార్వభౌమా! అధినాధ! నీకు ప్రీతి పాత్రుడైన వానికి సార్వభౌమత్వమును ప్రసాదింతువు. కోరిన వారి నుండి సార్వభౌమత్వమును లాగుకొందువు. నీవు కోరిన వారికి గౌరవమును ప్రసాదింతువు. కోరిన వానిని అవమాన పరతువు. (ఆలే ఇమ్రాన్ :27)

సయ్యదినా హ(జత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఈ బోధనలు నాకు మీకు ప్రయోజనంను చేకూర్చుగాకా!, భూమండలపు నక్షత్రముల వలే రూపుదిద్దుకొను పరివర్తనం మీలో కలుగును గాకా!, మీ సంరక్షకుని నుండి మీకు లభించిన తేజస్సు వలన ఈ భూమండలం కూడ ప్రకాశించునుగాకా! (ఆమీన్ సుమ్మ ఆమీన్).**

**ఉపదేశము: హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

పరిశుద్ధాత్మ కొన్ని సందర్భాలలో పావురం రూపంలో బహిర్గతమైనది. మరి కొన్ని సందర్భాలలో కొంత మంది అవతార పురుషులకు, ప్రవక్తలకు ఆవు రూపంలో బహిర్గతమైనది. మరి కొందరికి తాబేలు లేదా చాప రూపంలో బహిర్గతమైనది. పరిపూర్ణ మానవుడు అనగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించనంత వరకు ఆ పరిశుద్ధాత్మ మానవరూపంలో బహిర్గతం కాలేదు. కాని పరిపూర్ణ మానవుడైన ఆః హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించగానే పరిశుద్ధాత్మ కూడ మానవరూపంలో బహిర్గతమైనది. పరిశుద్ధాత్మకు అద్భుత శక్తులు న్నందున అది భూమ్యాకాశపు అంచులను తన శక్తులతో నింపడం ద్వారా ఖుర్ఆన్ బోధనలు అన్యారాధన నుండి కాపాడబడినాయి. కాని క్రైస్తవ ధర్మ స్థాపకునిపై పరిశుద్ధాత్మ చాలా బలహీనమైన రూపంలో అనగా పావురపు రూపంలో బహిర్గతమైనందున దుష్టఆత్మ అనగా షైతాన్ వారి ధర్మముపై ఆధిక్యతను సాధించినది. ఆ దుష్ట ఆత్మ తన ప్రతాపాన్ని, శక్తులను ఆ ధర్మముపై ఎంతగా చూపినదనగా అదొక కాలకూట విష సర్పం వలే దాడి చేసినది. ఈ కారణం చేతనే ఖుర్ఆన్ మజీద్ క్రైస్తవ ధర్మపు మార్గభ్రష్ఠత్వంను ప్రపంచంలోనే అతి పెద్ద మార్గభ్రష్టత్వంగా పేర్కొన్నది. అందుకే ఇలా తెల్పినది, బహుశా భూమ్యాకాశములు పగిలిపోయి ముక్కలు ముక్కలు అగును. మానవున్ని దేవుడు, దేవుని కుమారుడిని చేసి ఈ ప్రపంచంలోనే వారు అతి పెద్ద పాపంనకు ఒడిగట్టారు. అందుకే పవిత్ర ఖుర్ఆన్ ఆరంభంలోనే క్రైస్తవధర్మ ఖండన గలదు. అదేమనగా **ఇయ్యాక నఅబుదూ**, మరియు **వలా జ్వాల్లీన్** అనే సూక్తులతోలీ విషయాన్ని అర్థం చేసుకోవచ్చును. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ చివరిలో కూడ అనగా **ఖుల్ హువల్లాహు అహద్, అల్లాహు స్సమద్, లం యలిద్, వలం యూలద్** అనే సూక్తి ద్వారా కూడ క్రైస్తవ ధర్మాన్ని ఖండించినదని అర్థం చేసుకోవచ్చును. అంతేగాకా ఖుర్ఆన్ కరీం మధ్య భాగంలో కూడ క్రైస్తవ ధర్మపు విపత్తును గూర్చి గలదు. అనగా **తకాదుస్సమావాతు యతఫత్తరున** అను సూక్తి ద్వారా కూడ ఈ విషయాన్ని గ్రహించవచ్చును. అంతేగాకా ప్రపంచంపై మానవజీవితం మొదలైనప్పటి నుండి ఏనాడు కూడ ఇంతటి ఘోరంగా ప్రాణులను పూజించడం, మోసపూరిత మార్గాలను ఎంచుకోవడం జరుగలేదని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా తెలుస్తుంది. అందుకోసమే వాగ్వివాదానికి క్రైస్తవులనే ఆహ్వానించడం జరిగింది కాని అన్యారాదులను కాదు. పూర్వ కాలంలో ఈ పరిశుద్ధాత్మ పక్షుల రూపంలో, జంతువుల రూపంలో బహిర్గతమవడంలో గల ఆంతర్యంమేమిటి? దీనిని అర్థం చేసుకునేవారే స్వయముగా అర్థం చేసుకోగలరు. కాని ఇక్కడ మేము తెల్పునదేమనగా, మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మానవనైజం ఎంత బలిష్టముగా ఉన్నదనగా పరిశుద్ధాత్మనే మానవ రూపంలో బహిర్గత మవునట్లుగా ఆకర్షించింది. కావున మీరు ఇంతటి మహోన్నతుని సమాజికుడవై ఎందుకు అధైర్యపడుచున్నావు?. దేవదూతలు కూడ ఆకాశంలో మీ స్వచ్ఛత, నిజాయితిని చూసి ఆశ్చర్యపడి మీపై దురూద్ పంపునట్టి ఆదర్శనమును మీరు నిలపుము. మీరు ఒక మరణంను స్వీకరించుము, పలితముగా మీకు ఒక క్రొత్త జీవితం లభించును. మీరు మీ మనోవాంచలనన్నింటిని మీలో నుండి తీసిపారవేయుము, ఫలితముగా దైవం మీలో సమకూరిపోవును. ఒకవైపు పూర్తి శక్తి సామర్థ్యాలతో తెగతెంపులు చేసుకొనుము, మరోవైపు పటిష్టమైన అనుబంధాన్ని పెంపొందించుకొనుము. ఫలితముగా దైవం మీకు సహకరించును.

ఇప్పుడు నేను ముగిస్తున్నాను. మరియు దుఆ చేయుచున్నాను. ఈ బోధనలు నాకు మీకు ప్రయోజనంను చేకూర్చుగాకా!, భూమండలపు నక్షత్రముల వలే రూపుదిద్దుకొను పరివర్తనం మీలో కలుగును గాకా!, మీ సంరక్షకుని నుండి మీకు లభించిన తేజస్సు వలన ఈ భూమండలం కూడ ప్రకాశించునుగాకా! (ఆమీన్ సుమ్మ ఆమీన్).

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 84-85)**

బైఅత్ చేయడం వలన కల్గు లాభాలేమిటి? బైఅత్ చేయవలసిన అవసరమేమిటి? అనే విషయాన్ని మనం తెలుసుకోవాలి. ఎప్పటివరకైతే ఒక వస్తువు యొక్క ప్రాధాన్యత, దాని విలువ మనకు తెలియదో అప్పటి వరకు దాని విశిష్టతను మనము గుర్తించలేము. ఇంట్లో మానవ జీవితంనకు చెందిన ఎన్నో సిరి సంపదలు ఉండును. ఉదా॥ రూపాయలు, గవ్వలు, కట్టెలు మొ॥నవి. వస్తువు అవసరాన్ని బట్టి అందుకు అనుగుణంగా దానిని భద్రపర్చడం జరుగుతుంది. రూపాయలను, పైసలను దాచుటకు తీసుకొను జాగ్రతను అతడు ఒక గవ్వను భద్రపర్చుటకు తీసుకోలేడు. కట్టెల వంటి వాటికి ఒక మూలకు పడవేయును. దేనిని పోగొట్టుకున్నచో అతనికి చాలా నష్టము వాటిల్లునో దానినే అతడు చాలా జాగ్రతగా భద్రపర్చుకొనునని అధికులు భావిస్తుంటారు. అదే విధముగా బైఅత్‌లో కూడ "తౌబ" అనే అత్యంత వైభవోపేతమైన విషయం దాగియున్నది. దాని అర్థం రుజూఉ .(మరల సంప్రదించుట) మానవుడు అలవాటు పడినటువంటి లోపాలను ఒక స్వస్థలముగా భావించి, ఆ లోపాలను వదిలివేయుటను అనగా తన స్వస్థలమును విడిచిపెట్టునప్పుడు కలుగునట్టి స్థితికి మారుపేరుయే తౌబ. మరియు రుజూఉ అనగా పవిత్రతను అవలంభించడం.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

అనుచరుల ప్రస్థానములో భాగంగా నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనచరుల పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి ఖజ్రజ్ తెగకు చెందిన బనూ అబ్జర్ కు చెందినవారు. వీరి తల్లిపేరు ఫాతిమబిన్త్ అమ్రూ. వీరు బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొనిరి. బదర్, ఉహద్ యుద్ధములతో పాటు మౌతా యుద్ధములో పాల్గొను అనుగ్రహము వీరికి లభించినది. మౌతా యుద్ధములో వీరు అమరులైరి.

మరొక అనుచరులు హజ్రత్ సొహైల్ బిన్ ఖైస్, వీరి తల్లిపేరు నాయిలా బిన్త్ సలామా, వీరు ప్రఖ్యాత కవి హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ చిన్నాన కుమారులు. సహెల్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి.

మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుమైరా అష్జయీ. వీరు బనూ దుహ్మాన్‌కు చెందినవారు. అన్సార్‌ల మిత్రపక్షకులు. వీరు బదర్ యుద్ధములో తమ సోదరుడు హజ్రత్ ఖార్జతో కలిసి పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి.

మరో అనుచరులు హజ్రత్ ఉబైద్ బిన్ ఔస్ అన్సారి. వీరి తండ్రి గారి పేరు ఔస్ బిన్ మాలిక్. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔస్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో హజ్రత్ అఖీల్ బిన్ అబూ తాలిబ్‌ను బంధించిరి. ఇంకా వీరు హజ్రత్ అబ్బాస్, హజ్రత్ నౌఫల్‌ను కూడ బంధించిరని చెప్పుకోవడం జరిగింది. ఈ ముగ్గురిని తాడుతో కట్టి బంధించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకొని వచ్చినప్పుడు వారు సల్లం ఇట్లనిరి. لَقَدْ اَعَانَكَ عَلَيْهِمْ مَلَكٌ كَرِيْمٌ అనగా ఈ విషయములో నిశ్చయముగా ఒక గౌరవనీయ దైవదూత నీకు సహకరించెను. అందుకే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి 'ముఖిర్' అను బిరుదు ప్రసాదించిరి. అనగా గొలుసుతో బంధించువాడు.

హజ్రత్ ఉబైద్ బిన్ ఔస్ హజ్రత్ ఉమైమ బిన్త్ నుఉమాన్‌ను వివాహమాడిరి. హజ్రత్ ఉమైమ కూడ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి వారి బైఅత్‌ను అనుగ్రహంలను పొందిరి. ఇంతకు ముందు మరొక అనుచరుని ప్రస్తావనలో వచ్చిన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ గురించి నేను ఇప్పుడు ప్రస్తావించెదను. బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొన్న 70 అనుచరులలో వీరొకరు. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి.

ఇస్లాం సైన్యమునకు విజయం లభించిన తరువాత తాత్కాలిక అపజయం కల్గుటకు గల కారణం, వారిలో గల కొందరు సైనికులు (ఈ ఫలితాన్ని శ్రద్ధగా ఆలకించాలి. ఈ ఫలితాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) వెల్లడిస్తున్నారు. ) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు భిన్నముగా వ్యవహరించడం. హుజూర్ (స) ఆదేశానికి అనుగుణముగా నడుచుకొనుటకు బదులు వారు తమ అభిప్రాయానికి అనుగుణముగా నడుచుకున్నారు. ఒకవేళ వారు హృదయ కదళికలను నరాలు అనుసరించినట్లు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్క ఆదేశంపై ప్రపంచీకులందరు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అర్పించుటకు సిద్ధముగా ఉన్నచో, మేము విజయము సాధించినను, హతమార్చబడినను మీరు మాత్రం ఈ సంధును వీడకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినట్లుగా నడుచుకుంటూ ఒకవేళ వారు అక్కడి నుండి కదలకుండా ఉన్నచో శత్రువులకు మరల దాడి చేయు అవకాశం లభించేది కాదు, ఆపై ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులకు ఎలాంటి నష్టం వాటిల్లేది కాదు.

నమాజుల తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. అనగా నాదిరుల్ హుస్నా కెనడా గారిది. వీరు 20 డిసంబర్ తేదీన 85 సంIIల వయసులో సహజ మరణం పొందిరి. -اناللهواناالیہراجعون

సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 28 డిసంబర్ 2018 ( 28 ఫతహ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

అనుచరుల ప్రస్థానములో భాగంగా నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి అనచరుల పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి ఖజ్రజ్ తెగకు చెందిన బనూ అబ్జర్ కు చెందినవారు. వీరి తల్లిపేరు ఫాతిమబిన్త్ అమ్రూ. వీరు బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొనిరి. బదర్, ఉహద్ యుద్ధములతో పాటు మౌతా యుద్ధములో పాల్గొను అనుగ్రహము వీరికి లభించినది. మౌతా యుద్ధములో వీరు అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 407, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అర్రబీ అన్సారి (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)(తారీఖ్ మదీనత్ ఈ వ దమిష్క్ సంపుటి 2, పుట 11, బాబ్ సిర్‌యా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా షామ్ వ బ ఔసల్ అవాయిల్ ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 1995)

రెండవ అనుచరులు హజ్రత్ అతియా బిన్ నువైరహ్. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొన్నారని మాత్రమే వీరిని గూర్చి వ్రాయబడింది. (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 45, హజ్రత్ అతియా బిన్ నువైరహ్ (రజి), ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

మరొక అనుచరులు హజ్రత్ సొహైల్ బిన్ ఖైస్, వీరి తల్లిపేరు నాయిలా బిన్త్ సలామా, వీరు ప్రఖ్యాత కవి హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ చిన్నాన కుమారులు. సహెల్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 436, సొహైల్ బిన్ ఖైస్ రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సంవత్సరం ఉహద్ అమరుల సమాధులను సందర్శించుటకు వెళ్ళేవారు. వారు ఆ లోయలోకి చేరుకోవడంతోనే బిగ్గరగా ఇలా అనేవారు. **అస్సలాము అలైకుం బిమా సబర్‌తుం ఫనిఇమా ఉక్బద్దార్** అర్రాద్ అధ్యాయము యొక్క సూక్తి ఇది, అక్కడ **అస్సలాము అలైకుం** కు బదులుగా **అస్సలామున్ అలైకుం** (అర్రాద్ : 25) అని ప్రారంభమవుతుంది. అనగా మీ అందరికి శాంతి కలుగుగాకా! దేనిని గూర్చి మీరు సహనంతో ఎదురుచూస్తున్నారో!. **అస్సలాము అలైకుం బిమా సబర్‌తుం ఫనిఇమా ఉక్బద్దార్** ఆ గృహము లభించుట ఎంత శ్రేయస్సుకరం, ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఈ పరంపరను హజ్రత్ అబూబకర్(రజి), హజ్రత్ ఉమర్ (రజి), హజ్రత్ ఉస్మాన్ (రజి) కొనసాగించారు. ఆ తరువాత కాలంలో హజ్రత్ ముఆవియా (రజి) హజ్ చేయుటకు గాని, ఉమ్రా చేయుటకు గాని వచ్చినచో ఉహద్ యుద్ధ అమరుల సమాధులను సందర్శించుటకు వెళ్ళేవారు. ఆఁహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనే వారు. **లైత అన్ని ఘూదిర్‌తూ మఅ అస్‌హాబల్ జబలి** నేను కూడ ఈ పర్వతముల వారితో వుంటే బాగుండేది. అనగా నేను కూడ ఆ రోజు అమరుడనై వుంటే బాగుండును. అదే విధముగా హజ్రత్ సఅద్ బిన్ అబి వకాస్ మదీనా నుండి ఉత్తర, పశ్చిమ దిశలో ఉన్నటువంటి తమ స్వగ్రామము ఘాబత్‌కు తమ ఆస్థులను చూసుకొనుటకు వెళ్ళునప్పుడు ఉహద్ అమరుల సమాధులను సందర్శించుటకు వెళ్ళువారు. మూడు సార్లు వారికి సలాంలు తెలుపేవారు. ఆ తరువాత తమ తోటివారి వైపు చూసి వారితో మీ సలాంలకు ప్రతి సలాంలు చేయు ఈ అమరులకు మీరు సలాంలు తెలుపరా?, వీరికి ఎవరు సలాంలు తెల్పినను వారికి వీరు ప్రళయదినమున సలాంలు తెలుపెదరు అని హితోబోధ చేసేవారు.

ఒక సారి హజ్రత్ ముస్‌అబ్ బిన్ ఉమైర్ సమాధి సమీపము నుండి వెళ్ళుచుండగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ నిలిచి దుఆ చేసిరి. అనంతరం ఈ సూక్తిని పఠించిరి.

مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ صَدَقُوْا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ ۚ فَمِنْهُمْ مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ ۖ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ۝

(అహ్‌జాబ్:24) అనగా ఈ విశ్వాసుల నుండి కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానమునకు సత్యరూపమిచ్చిరి. కొందరు తమ అభిప్రాయమును పూర్తి చేసికొనిరి. (యుద్ధము చేయుచు హతమార్చబడిరి.) **మినల్ మోమినీఈ రిజాలున్ సదఖూ మా అహదుల్లాహ్ అలైహి.** వారిలో తమ కోరికలను నెరవేర్చుకున్న వారు కూడ గలరు. వారిలో నుండి కొందరు ఇప్పటికి వేచి వున్నారు. తమ సంకల్పములో ఎట్టి మార్పు వారు రానివ్వలేదు. అనంతరం ఇట్లనిరి. వీరు ప్రళయ దినమున అల్లాహ్ తఆలా దృష్టిలో అమరులుగా పరిగణించ బడుదురని నేను సాక్ష్యమిస్తున్నాను. మీరు వీరి వద్దకు వచ్చి వీరిని సందర్శింస్తూ, వీరికి శాంతి సందేశము లందించుము. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతని ప్రమాణముగా చెప్పుచున్నాను. వీరికి శాంతి సందేశమందించిన వారందరికి వీరు ప్రళయ దినమున సమాధానమిత్తురు. కనుక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఇక్కడికి వచ్చి వీరిని సందర్శించి వీరికి శాంతి సందేశములు అందించేవారు. (కితాబుల్ మఘాజి జికర్ మిన్ ఘజ్వతుల్ ఉహద్ సంపుటి1, పుట 267, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004).

హజ్రత్ సహెల్ బిన్ ఖైస్ సోదరీమణులు హజ్రత్ సఖ్త, హజ్రత్ ఉమ్రా కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిరి. వారి బైఅత్ చేసి అనుగ్రహములు పొందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 301, సఖ్తి బిన్త్ ఖైస్, ఉమ్రా బిన్త్ ఖైస్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990).

మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుమైరా అష్‌జయీ. వీరు బనూ దుహ్‌మాన్‌కు చెందినవారు. అన్సార్‌ల మిత్రపక్షకులు. వీరు బదర్ యుద్ధములో తమ సోదరుడు హజ్రత్ ఖార్జతో కలిసి పాల్గొనిరి. వీరు ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 218-219, అబ్దుల్లాహ్ బిన్ హుమైర్ , ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

ఉహద్ యుద్ధములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో కలిసి రెండు పర్వతముల మధ్య నున్న సంధులో స్థిరంగా నిలబడిన వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుమైర్ కూడ యుండిరి. విజయ దృశ్యమును చూచి విజయులైన ముస్లిములను కలిసేందుకు ఇతర అనుచరులు వెళ్ళినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హుమైర్ వారికి నచ్చచెప్పుటకు నిలబడిరి. మొదట అల్లాహ్ తఆలాను స్తుతించిరి. అనంతరం అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత వహించాలని ఉపదేశించిరి. కాని వారు వీరి మాట వినకుండా వెళ్ళిపోయిరి. తుదకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు ఆ సంధులో పది మంది అనుచరుల కంటే ఎక్కువ మంది లేకుండిరి. ఇంతలోనే ఖాలిద్ బిన్ వలీద్, ఇక్రమ బిన్ అబూజహల్ ఆ సంధును ఖాళీగా చూచి అక్కడ మిగిలిపోయిన అనుచరులపై దాడి చేసిరి. ఈ కొద్ది సైన్యము వారిపై బాణములు విసిరెను. కాని అవిశ్వాసులు క్షణాల్లో అక్కడికి చేరుకొని వారిని హతమార్చిరి. (ఇమ్తుల్ అస్మాఅ సంపుటి 9, పుట 229, ఫసల్ ఫి జిక్రి మన్ ఇస్తఅల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1999).

ఈ ఉహద్ సంఘటనను వివరించుచు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇట్లు వ్రాసిరి. "అల్లాహ్ తఆలా సహాయమును నమ్ముకొంటూ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకెళ్ళిరి. అనంతరం ఉహద్ అంచున ఉహద్ పర్వతము ముస్లిముల వెనుక వచ్చునట్లు, మదీనా ముందుకు వచ్చునట్లు విడిది చేసిరి. ఈ విధముగా హుజూర్ (స) సైన్యనమునకు వెనుక భాగమున తగు రక్షణ ఏర్పాట్లు చేసిరి. వెనకనున్న పర్వతముల మధ్య కొంత సంధు వుండెను. అక్కడి నుండి దాడి జరిగే అవకాశముండెను. అక్కడ వారు రక్షణ ఏర్పాట్లు చేస్తూ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ నాయకత్వములో 50 బాణ విళ్ళుకారులైన అనుచరులను నియమించిరి. ఏది ఏమైనను మీరు ఈ సంధును వీడకూడదు, శత్రువులపై బాణాలు విసురుతూనే ఉండాలని వారికి సూచించిరి. ఈ సంధు రక్షణ గురించి హుజూర్ (స) ప్రత్యేక శ్రద్ధ వుండెను. అందుకే అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌కు ఈ సంధును ఎట్టి పరిస్థితిలో మీరు వీడకూడదు. మాకు విజయము లభించి, శత్రువు పారిపోవుటను మీరు చూచినను మీరీ స్థలమును విడిచి పెట్టకూడదు. ఒకవేళ ముస్లిములు ఓటమికి గురై, శత్రువుకు మాపై విజయము లభించినదని మీకు తెలిసినను ఇక్కడి నుండి మీరు కదలకూడదని పదే పదే హెచ్చరించిరి. మరో కథనములో "ఒకవేళ పక్షులు మా మాంసంను పీక్కుతింటున్నను ఇక్కడి నుండి రావలెనని మరల ఆదేశము అందనంత వరకు మీరు ఇక్కడి నుండి కదలకూడదు." అని ఆదేశించినట్లు గలదు. ఈ విధముగా వారు (స) తమ వెనుక భాగమునకు పూర్తిగా రక్షణ చర్యలు చేపట్టి ఇస్లామీయ సైన్యమును వరుసలో నిలబెట్టిరి. వివిధ బృందములను విడదీసి వివిధ చోట్ల సైన్యాధికారులను నియమించిరి. ........

విజయోత్సహంను చూసిన అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ తోటి సైనికులు తమ సైన్యాధిపతి అయినా అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో మనకు విజయము లభించినది, ఓటమికి గురైన శత్రువుల సామాగ్రిని ముస్లిములు ప్రోగుచేయుచున్నారు, కావున మేము కూడ మేము కూడ వారితో సామాగ్రిని ప్రోగుచేయుటకు అనుమతి నివ్వగలరని కోరిరి. అందుకు అబ్దుల్లాహ్ వారిని నివారించి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేక ఆదేశము వారికి గుర్తు చేసిరి. కాని వారు విజయానందములో తమనుతావే మరిచిపోవుచుండిరి. అందుకే వారు వారి హెచ్చరికలను లెక్కచేయలేదు. పైగా పూర్తి విజయము లభించనంత వరకు ఈ సంధును వీడకూడదని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం, కాని ఇప్పుడు విజయము వరించినది. కావున వెళ్ళుటలో అభ్యంతరమేమి లేదని సమాధానమిస్తూ అక్కడి నుండి క్రిందికి దిగి వచ్చిరి. ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు 5గురు ఏదా 7గురు అనుచరులు తప్ప ఈ సంధు రక్షణకై ఎవరు నిలబడలేకుండిరి. ఖాలిద్ బిన్ వలీద్ చురుకైన దృష్టి ఈ సంధుపై పడగానే అక్కడ అధిక సంఖ్యలో సైనికులు లేరని గమణించి. తమ సైనికులను ప్రోగు చేసుకొని క్షణం ఆలస్యం చేయకుండా ఆసంధు వైపు దూసుకొచ్చెను. వారిని అనుసరించుచు ఇక్రమ బిన్ అబూజహల్ సైన్యం కూడ వచ్చెను. వీరి రెండు సైన్యములు అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌తో పాటు వారి సహచరులను ఒక్క క్షణంలో హతమార్చి ఇస్లామీ సైన్యముపై వెనుక నుండి అకస్మాత్తుగా దాడి చేసెను. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 487-488 మరియు 491, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

మరో అనుచరులు హజ్రత్ ఉబైద్ బిన్ ఔస్ అన్సారి. వీరి తండ్రి గారి పేరు ఔస్ బిన్ మాలిక్. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔస్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో హజ్రత్ అఖీల్ బిన్ అబూ తాలిబ్‌ను బంధించిరి. ఇంకా వీరు హజ్రత్ అబ్బాస్, హజ్రత్ నౌఫల్‌ను కూడ బంధించిరని చెప్పుకోవడం జరిగింది. ఈ ముగ్గురిని తాడుతో కట్టి బంధించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం వద్దకు తీసుకొని వచ్చినప్పుడు వారు సల్లం ఇట్లనిరి. لَقَدْ اَعَانَكَ عَلَيْهِمْ مَلَكٌ كَرِيْمٌ అనగా

ఈ విషయములో నిశ్చయముగా ఒక గౌరవనీయ దైవదూత నీకు సహకరించెను. అందుకే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి 'ముఖీర్' అను బిరుదు ప్రసాదించిరి. అనగా గొలుసుతో బంధించువాడు. (ఉసదల్ ఘాబా సంపుటి 3, పుట 528–529, ఉబైద్ బిన్ ఔస్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003). మరొక కథనములో హజ్రత్ అబ్బాస్‌ను బంధించిన అనుచరుని పేరు హజ్రత్ అబుల్ యసర్ కఅబ్ బిన్ అమ్రూ అని కూడ గలదు. (ఉసదల్ ఘాబా సంపుటి 6, పుట 326–327, అబుల్ యసర్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హజ్రత్ ఉబైద్ బిన్ ఔస్ హజ్రత్ ఉమైమ బిన్త్ నుఉమాన్‌ను వివాహమాడిరి. హజ్రత్ ఉమైమ కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి వారి బైఅత్‌ను అనుగ్రహంలను పొందిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 8, పుట 257, ఉమైమ బిన్త్ నుఉమాన్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

ఇంతకు ముందు మరొక అనుచరుని ప్రస్తావనలో వచ్చిన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ గురించి నేను ఇప్పుడు ప్రస్తావించెదను. బైఅతె ఉ ఖ్బా సానియాలో పాల్గొన్న 70 అనుచరులలో వీరొకరు. వీరు బదర్, ఉ హద్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వీరు అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 362, అబ్దుల్లాహ్ బిన్ జుబైర్(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ భర్త అయిన హజ్రత్ అబుల్ ఆస్ బదర్ యుద్ధములో అన్యారాధకుల తరపున పాల్గొనిరి. వారిని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ బంధించిరి. (అల్ ముస్తద్రికుల్ అలల్ సహీహైన్ , కితాబ్ మఅరుఫతు స్సహాబ జికర్ మనాకిబ్ అబిల్ ఆస్ బిన్ రబిఅ హదీస్ సంపుటి 3, పుట 262, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) వీరి విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) సీరత్ ఖాతమున్నబియ్యాన్‌లో ఈ విధముగా వ్రాసిరి.

" ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే భర్త అయిన హజ్రత్ అబుల్ ఆస్‌కూడ బదర్ ఖైదిగా పట్టుబడినాడు. వారి విడుదలకు పరిహారంగా ఇంకా మక్కాలోనే ఉన్నటువంటి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె హజ్రత్ జైనబ్ కొంత సామాగ్రిని పంపించారు. అందులో వారి ఒక హారము కూడ యుండెను. ఈ హారమును హజ్రత్ ఖదీజా కట్న కానుకలలో భాగంగా తమ కెమార్తె జైనబ్‌నకు ఇచ్చిరి. ఈ హారమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూడగానే తమ స్వర్గీయ భార్య ఖదీజా గుర్తుకొచ్చిరి. వారి కంట నీరు గారెను. మీరు కోరినచో జైనబ్ సొమ్మును ఆమెకు తిరిగి ఇచ్చివేయగలరని అనుచరులతో వారనిరి. సంజ్ఞ లభించగానే అనుచరులు జైనబ్ సొమ్మును తక్షణమే తిరిగి ఇచ్చివేసిరి. నగదు పరిహారమునకు బదులుగా అబుల్ ఆస్ మక్కా వెళ్లి జైనబ్‌ను మదీనాకు పంపించవలెననే నిబంధన విధించి అతనిని విడిచి పెట్టిరి. ఈ విధంగా ఒక విశ్వాస ఆత్మ అవిశ్వాస గృహము నుండి మోక్షము పొందినది. కొంత కాలము తర్వాత అబుల్ ఆస్ కూడ ఇస్లాం స్వీకరించి మదీనాకు ప్రస్థానము చేసిరి. ఇలా భార్యాభర్తలిద్దరు మరల ఏకమైరి.

(సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 368, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) )

ఉహద్ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌ను 50 మంది సైనికులకు సైన్యాధిపతిగా నియమించి, ముసల్మానుల వెనుక ఉన్నటువంటి ఉహద్ పర్వతశ్రేణిపై గల ఖాళి స్థలములో రక్షణ బాధ్యతలు అప్పగించిరి. మిగిత విషయమంతయు హజ్రత్ అబ్దుల్లాహ్ ఉమైర్(రజి) ప్రస్తావనలో ప్రస్తవించడం జరిగింది. మిగిలిన కొన్ని విషయాలను తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసిరి.

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్‌పై గల నమ్మకంతో యుద్ధమునకు బయలు దేరి, ఉహద్ పర్వతము వద్దకు చేరుకొని, పర్వతము ముసల్మానుల వెనుక భాగంలో వచ్చునట్లు, మదీనా ముందు భాగంలో వచ్చునట్లు విడిది చేసిరి. ఈ విధముగా హుజూర్ (స) సైన్యపు వెనుక భాగంనకు పటిష్ఠ భద్రత కల్పించిరి. ........ ఆపై మరల హుజూర్(స) అబ్దుల్లాహ్‌బిన్ జుబైర్ నాయకత్వంలో 50 మంది సైనికులను పర్వతశ్రేణుల మధ్యలో భద్రతకై నియమించి, ఏది ఏమైనప్పటికిని మీరు ఇక్కడి నుండి కదలకూడదని, శత్రువులపై బాణాలు విసురుతూనే ఉండాలని పదే పదే ఆదేశించిరి. (సీరత్ ఖాతమున్నబీయ్యాన్ పుట 487, రచయిత మిర్జా బషీర్ అహ్మద్ సాహెబ్ ఎం.ఏ (రజి))

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సంధుకు అధిక ప్రాముఖ్యతనిస్తూ ప్రత్యేక రక్షణ చర్యల కోసం అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌కు ఏది ఏమైనప్పటికి, ఎట్టి పరిస్థితులలో మనకు విజయం చేకూరి, శత్రువులు పారిపోయినప్పటికి లేదా ఒకవేళ మనము ఓడిపై మన శత్రువులు విజయం సాధించినప్పటికి మీరు ఈ ప్రాంతమును వీడకూడదని, విడిచి ఎక్కడికి వెళ్ళరాదని పదే పదే సూచించడం జరిగిందని ఇంతకు ముందే ప్రస్తావించడం జరిగింది.

హజ్రత్ బరఅ బిన్ ఆజిబ్ ఇట్లు తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధరోజున కాలినడుకన వెళ్ళు సైన్యానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌ను సైన్యాధిపతిగా నియమించిరి. ఈ సైన్యం 50మందితో కూడినది. రాబందులు మమ్ములను పీక్కొని తినుచున్న కూడ మీరు ఇక్కడి నుండి కదల కూడదని పదే పదే హెచ్చరించిరి. నేను మిమ్ములను పిలుచు వరకు మీరు ఆ ప్రాంతము నుండి కదలకూడదు. మనకు విజయం చేకూరినను, శత్రువులను పూర్తిగా నిస్సహాయులను చేసినను నేను పిలుచు వరకు మీరు ఈ ప్రాంతమును విడిచి ప్రక్కకు కూడ కదలకూడదు. ఆ ప్రకారం గానే ముసల్మానులు శత్రువులను ఓడించి పారిపోవునట్లు చేసిరి. హజ్రత్ బరఅ మరల ఇట్లు తెల్పిరి. దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. అన్యారాధపు మహిళలు తాము ధరించిన దుస్తువులను పైకి ఎత్తుకొని పరుగెత్తడంను నేను నా కన్నులారా చూశాను. ( ఆ కాలంలో మహిళలు సైనికులను రెచ్చగొట్టుటకు సైన్యంతో పాటు వెళ్ళేవారు). వారు పరుగెత్తుచున్న సమయంలో వారి మోకాళ్ళు కూడ కనిపించుచుండెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ తోటి సైనికులు మిత్రులారా! మీ సోదరులు విజయం సాధించారు, మరి ఇంకా మీరెందుకు వేచి చూస్తున్నారు. మనం కూడ వెళ్ళి సామాగ్రిని ప్రోగుచేసెదము పదండి అని పిలుపునిచ్చుకొనిరి. అందుకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ మీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన హెచ్చరికలను మరిచిపోయారా? అని వారికి గుర్తుచేసిరి. అందుకు వారు అనగా ఎవరైతే ఆ ప్రాంతమును వీడాలనుకున్నారో వారు ఇట్లనిరి. దేవుని ప్రమాణం మేము తప్పకుండా అక్కడి చేరుకొని యుద్ధ సామాగ్రిని ప్రోగు చేసుకొందుము. విజయం తరువాత మిగత సైన్యమంతయు శత్రువుల యుద్ధ సామాగ్రిని ప్రోగు చేయుచున్నది. వీరు అక్కడికి చేరుకోగానే పారిపోవుచున్న శత్రువులు తిరిగి వచ్చిరి. అనగా శత్రువులు ఒక్కసారిగా అకస్మత్తుగా దాడిచేసిరి. చేతికందిన విజయం అపజయంగా మారిపోయినది. మరల హజ్రత్ బరఅ (రజి) ఇలా వ్రాసిరి. ఈ సంఘటన గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. రసూలు అన్నిటికన్న వెనుక ఉ న్నటువంటి సమూహంలో ఉండి మిమ్ములను పిలుచుచుండెను. ఆలేఇమ్రాన్ సూక్తి ఇది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం 12 మంది కన్న ఎక్కువగా లేకుండిరి. అవిశ్వాసులు మనవారిలో 70 మందిని అమరులను చేసిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు బదర్ యుద్ధంలో 140మంది అవిశ్వాసులకు నష్టాన్ని చేకూర్చిరి. అనగా 70 మంది ఖైది చేయబడ్డారు, 70 మంది హతమార్చబడ్డారు.

అబూ సుఫ్యాన్ మూడు సార్లు గట్టిగా ఇలా పిలిచెను. (ఇదంతయు ఉహద్ యుద్ధ సంఘటనయే). మీలో ముహమ్మద్ ఉన్నాడా? (సల్లల్లాహు అలైహి వసల్లం), నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సమాధానము నివ్వకూడదని అనుచరులను అడ్డుకొనిరి. అవిశ్వాసులు

ముందు ఓడిపోయినప్పటికి, తరువాత వారు ఆ సంధులో నుండి అకస్మాత్తుగా ముసల్మానులపై దాడి చేసి విజయమును సాధించిరి. అప్పుడు అతడు మీలో ముహమ్మద్ ఉన్నాడా? అని ప్రశ్నించెను. కాని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారికి సమాధానమ్వికూడదని అనుచరులను అడ్డుకొనిరి. మరల అతడు గట్టిగా మూడు సార్లు ఇలా పిలిచెను. మీలో అబూ కఅఫా కుమారుడు అనగా హజ్రత్ అబూబకర్ (రజి) ఉన్నాడా?. మరల మూడు సార్లు గట్టిగా మీలో ఖత్తాబ్ కుమారుడు అనగా హజ్రత్ ఉమర్(రజి) ఉన్నాడా? అని పిలిచెను. ఆ తరువాత అతడు తన వారితో కలసి వెళ్ళెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సారి సమాధానం ఇవ్వకూడదని అడ్డుకొనిరి. మరల ఇట్లనెను. అతడు తన వారి వద్దకు చేరుకున్న తరువాత వీరు చనిపోయారు. ఈ ముగ్గురు వారికి నాయకులయ్యేవారు, ఈ ముగ్గురు హతమార్చబడ్డారు. ఈ పలుకులు వినగానే హజ్రత్ ఉమర్ తమను తాము అదుపుచేసుకోలేక పోయి, ఓ దేవుని శత్రువులారా! మీరు అబద్ధమాడుచున్నావని, నీవు ఎవరిని గూర్చి అడిగితివో వారందరు బ్రతికే ఉన్నారని, నీకు ఇష్టంలేని మరెన్నో విషయాలు మీరు తప్పకుండా చూడవలసి ఉండునని సమాధానమిచ్చిరి. అబూ సుఫ్యాన్ సమాధానముగా ఇది బదర్ యుద్ధానికి ప్రతీకారమని, యుద్ధం ఒక ఢోలు వంటిందని ఒకసారి ఒకరికి విజయం వరించగా మరోసారి మరొకరికి విజయం ప్రాప్తించునని, మీలో కొందరి ముక్కులు, చెవులు కోసి వేయబడి ఉండునని, నేను అలా చేయమని ఎవరికి తెలుపలేదని, అలా చేయుటను నేను తప్పుగా భావించడం లేదని అంటూ వెళ్ళిపోయెను. అతడు వెళ్ళిపోతు వెళ్ళిపోతు హుబుల్‌కు జై, హుబుల్‌కు జై అంటూ నినాదాలు చేసెను. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు మీరు సమాధానమును ఎందుకు ఇవ్వడం లేదని అనుచరులను ప్రశ్నించిరి. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! మేము ఏమని సమాధానమునివ్వాలి అని ప్రశ్నించిరి. అప్పుడు హుజూర్ (స) అల్లాహ్ అందరికన్న గొప్పవాడు, అతడే వైభవంతుడు అని సమాధానం ఇవ్వమని ఆదేశించిరి. అందుకు అబూ సుఫ్యాన్ మాకు ఉజ్జా అనే విగ్రహం గలదు, మీకు ఉజ్జాఅనేది ఏదియు లేదు కదా? అని గట్టిగా అరిచెను. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు అతనికి సమాధానం ఇవ్వరా? అని ప్రశ్నించిరి. హజ్రత్ బరఅ బిన్ ఆజిబ్ ఇట్లు తెల్పిరి. అనుచరులు ఓ రసూలుల్లాహ్! అందుకు మేము ఏమని సమాధానమివ్వాలి? అని అడిగిరి. అప్పుడు హుజూర్ (స) ఇట్లనిరి. అల్లాహ్ మౌలానా, వలా మౌలా లకుం. అనగా అల్లాహ్‌యే మాకు సహాయకుడు, మీకు సహాయకుడు ఎవరు లేరు. (సహి బుఖారి కితాబుల్ జిహాద్ వల్ యసీర్ బాబ్ మా యక్రా మిన్ తనాజఅ వల్ ఇఖ్తిలాఫి ఫిల్ హర్బ్, హదీస్ 3039).

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు కూడ ఉహద్ యుద్ధ సంఘటనను ఎంతో క్లుప్తముగా వివరించిరి. వారిట్లనిరి. "రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నున్న అనుచరులు అవిశ్వాసుల సమూహాము నేట్టి వేయడం వలన వెనక్కి వెళ్ళిరి కాని అవిశ్వాసులు వెనిక్క జరగగానే వారు మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం చుట్టు చేరుకొనిరి. వారిని అక్కడి నుండి ప్రక్కకు తీసుకొని వెళ్ళిరి. ఉబైదహ్ బిన్ జర్రాహ్ అను అనుచరుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తలలో గ్రుచ్చుకున్న ఒక ఇనుప మేకును బలవంతముగా తన దంతాలతో లాగి బయటికి తీసెను. ఫలితముగా వారి రెండు దంతాలు విరిగిపోయినవి. కొంత సమయము తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం స్పృహలోకి వచ్చిరి. అనుచరులు నలు వైపుల ఇతర అనుచరులను పంపించి ముస్లిములను ప్రోగు చేసిరి. పారిపోయిన సైన్యము మరల ప్రోగవ్వడం మొదలయ్యెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తీసుకొని పర్వతము అంచున చేరిరి. పర్వతము అంచున మిలిగిన సైన్యము నిలిచి వుండగా అబూసుఫ్యాన్ గట్టిగా ఇట్లు అరిచెను. మేము ముహమ్మద్‌ను (సల్లల్లాహు అలైహి వసల్లం) హతమార్చినాము. అబూసుఫ్యాన్ మాటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ముస్లిములు బలహీన స్థితిలో వున్నందున వాస్తవమును తెలుసుకొని శత్రువు మరల దాడి చేయచ్చుననే భావనతో వారు మౌనము పాటించిరి. ఇస్లామీయా సైన్యం నుండి అతని ప్రకటనకు ఎలాంటి ఖండన రాకపోవడంతో అతను చేసిన ప్రకటన నిజమైనదనే అతడు భావించెను. అతడు మరల గట్టిగా మేము అబూబకర్(రజి)ను కూడ హతమార్చినాము అని ప్రకటించెను. ఇందుకు నీవు ఎలాంటి సమాధానం ఇవ్వకుము అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి)ను ఆదేశించిరి. ఆ తరువాత మరల అబూసుఫ్యాన్ మేము ఉమర్ (రజి)ను కూడ హతమార్చినాము అని ప్రకటించెను. అప్పటికి సహనంతో ఉన్న హజ్రత్ ఉమర్ (రజి) అల్లాహ్ కృపానుసారంగా మేమందరము బ్రతికే ఉన్నాము, మీతో యుద్ధం చేయుటకు మేము సిద్ధముగా ఉన్నామని సమాధానము ఇచ్చుటకు నిలబడుచుండగా ముసల్మానులను ఇబ్బందులకు గురి చేయకుము, మౌనంగా ఉండమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వారించిరి. ఫలితముగా అవిశ్వాసులకు మేము ఇస్లాం స్థాపకులను, వారి కుడి, ఎడమ బుజాలను కూడ హతమార్చినామనే నమ్మకం పెరిగిపోయింది. అప్పుడు అబూసుఫ్యాన్, అతని సహచరులు ఆనందముతో اُعْلُ هُبُلْ (ఊలు హుబుల్) అనగా మా గౌరవనీయ విగ్రహము హుబుల్ గొప్పది. నేడు అది ఇస్లాంను అంతమొందించెను అని నినాదించిరి." మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెల్పిరి. అప్పటి వరకు తమ మరణం, హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి)ల మరణంను గూర్చి చేసిన ప్రకటణను విని గాయపడిన ముసల్మానులపై శత్రవులు మరల ఎక్కడ దాడిచేసి వారిని హతమార్చేదరో అని భావించి సహనంను పాటించి సమాధానం ఇవ్వకండని హితోపదేశం చేసిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏకేశ్వరుడైన అల్లాహ్ గౌరవ విషయం రాగానే, విగ్రాహాల నినాదాలు యుద్ధమైదానంలో వినిపిస్తుండగా వారి (స) ఆత్మ కంపించిపోయి ఎంతో ఉద్రేకంతో అనుచరులవైపు చూస్తూ మీరేందుకు సమాధానం ఇవ్వడం లేదని ప్రశ్నించిరి. అందుకు మేమేమి సమాధానమివ్వాలని అనుచరులు అడుగగా, **అల్లాహు ఆలా వ అజల్, అల్లాహు ఆలా వ అజల్** అని సమాధానమివ్వండని తెల్పిరి. అనగా హుబుల్ గొప్పదని మీరు అబద్ధమాడుచున్నారు. భాగస్వామి లేని అల్లాహ్ తఆలాయే గొప్ప. ఈ విధముగా వారు తాము సజీవంగానే ఉన్నామని శత్రువులకు సమాచారం నిచ్చిరి. ఈ ధైర్య, సహసాలతో కూడిన సమాధానం శత్రువులపై ఎంతటి ప్రభావాన్ని చూపినదనగా, మొదట వారి ఆశలన్ని ఈ సమాధానంతో నీరుగారిపోయాయి. పైగా వారి ముందు గాయపడిన పిడికెడు ముసల్మానులు ఉన్నప్పుడు వారిపై మరల దాడి చేసి వారందరిని ప్రపంచ చట్టాల ప్రకారం హతమార్చు అవకాశం ఉన్నప్పటికి ముసల్మానుల సమాధానం వినగానే, వారి ఉత్తేజంను చూడగానే మరల దాడి చేయుటకు వారికి ధైర్యం సరిపడలేదు. కేవలం వారికి లభించిన విజయమును తలచుకుంటు ఆనందంతో మక్కాకు తిరిగి వెళ్ళిపోయిరి. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 252, 253).

فَلْيَحْذَرِ الَّذِيْنَ يُخَالِفُوْنَ عَنْ اَمْرِهٖٓ اَنْ تُصِيْبَهُمْ فِتْنَةٌ اَوْ يُصِيْبَهُمْ عَذَابٌ اَلِيْمٌ ○ (అన్నూర్:64) అను సూక్తిని విశ్లేషించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లనిరి.

అనగా ఈ ప్రవక్తను వ్యతిరేకించుచున్న వారు అల్లాహ్ తఆలా తరపున ఏదేని ఆపదకు గురగుదురని లేదా బాధాకరమైన శిక్షను అనుభవింతురని భయపడవలెను. ఉహద్ యుద్ధములో హుజూర్(స) ఆదేశమును పాటించనందుకు ఇస్లామీ సైన్యమునకు ఎంత నష్టము వాటిల్లెనో గమనించవచ్చును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం రెండు పర్వతముల మధ్య నున్న ఒక సంధు రక్షణ కొరకు 50 మంది సైనికులను నియమించిరి. ఈ సంధు ఎంత ముఖ్యమైనదనగా వారి అధికారి అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ అన్సారిని హుజూర్ (స) పిలిచి మేము హతమైనా లేక విజయము సాధించినా మీరు ఈ సంధును వీడకూడదని ఆదేశించిరి. కాని అవిశ్వాసులు ఓటమికి గురైపారిపోవుచున్నప్పుడు,

ముసల్మానులు వారిని వెంబడించడం ప్రారంభించారు, అప్పుడు ఆ సంధులో నియమించబడిన సైనికులు తమ అధికారితో మనకు విజయము లభించినది. ఇక మనమిక్కడ నిలుచుట వ్యర్థమనబడును. కావున మేము కూడ యుద్ధములో పాల్గొను పుణ్యము పొందుటకు మీరు మాకు అనుమతి ఇవ్వగలరని కోరిరి. అందుకు వారు మనకు విజయము చేకూరినను, అపజయము నొందినను మీరు ఇక్కడి నుండి కదలరాదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మనలను ఆదేశించెను. కావున మీరు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు విరుద్ధంగా వ్యవహరించకండని ఆ అధికారి వారికి నచ్చచెప్పెను. అందుకు వారు "విజయము సాధించినను మీరు ఇక్కడే ఉండమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం కాదు, కేవలం మనకు ప్రత్యేకమైన శ్రద్ధ కల్పించుటకే ఇలా ఆదేశించారు, కావున మనకు విజయం చేకూరిన తరువాత మనకు ఇక్కడ ఇంకేం పని యున్నది" అని సమాధానమిస్తూ వారు దైవ ప్రవక్త ఆదేశమును వీడి తమ అభిప్రాయమునకు ప్రాధాన్యతనిచ్చుచు ఈ సంధును విడిచి పెట్టిరి. అక్కడ కేవలం కొందరు మాత్రమే కాపాల కాస్తూ ఉండిరి. (అనగా అబ్దుల్లాహ్ బిన్ జుబైర్, మరియు కొంత మంది సైనికులు ఉండిరి.) అవిశ్వాసుల సైన్యం మక్కావైపు పారిపోవుచున్నప్పుడు వారి నాయకుడు ఖాలిద్ బిన్ వలీద్ వెనక్కి తిరిగి చూడగా ఈ సంధు ఖాళీగా కనిపించెను. వెంటనే అతడు ఉమ్రూ బిన్ ఆస్‌ను పిలిచి మసల్మానులపై దాడి చేయుటకు మనకు ఇదొక అద్భుత అవకాశం, అప్పటి వరకు వారు ఇస్లాంను స్వీకరించలేదు. కావున వెంటనే వారివురు పారిపోతున్న తమ సైన్యమును ప్రోగు చేసి, ఇస్లామీ సైన్యమునకు కనబడకుండా పర్వతముపైకి చేరుకొని అక్కడ వున్న కొద్ది మంది ముస్లిం సైనికులను ముక్కలు ముక్కలుగా నరికి ఇస్లామీ సైన్యముపై వెనుక నుండి దాడి చేసిరి. విజయానందములో చెల్లాచెదురైన ముస్లిములు అకస్మాత్తుగా జరిగిన ఈ దాడి వలన నిలబడలేక పోయిరి. కేవలం కొందరు అనుచరులు మాత్రమే పరుగెత్తుకొచ్చి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు చేరుకొనిరి. వీరి సంఖ్య 20 కంటే ఎక్కువ లేకుండెను. కాని ఈ కొందరు అనుచరులు ఎప్పటి వరకు శత్రువును ఎదురించగలరు. తుదకు అవిశ్వాసుల ఒక సమూహము వలన ముస్లిం సైనికులు కూడ వెనక్కి నెట్ట బడిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా మిగిలిపోయిరి. అంతలోనే హుజూర్(స) తల మకుటంనకు ఒక రాయి తగిలెనందున మకుటమునకు గల ఒక మొల హుజూర్ (స) తలకు కుచ్చుకొనెను. ఫలితముగా వారు(స) స్పృహ కోల్పోయి ఒక గుంటలో పడిపోయిరి. ఈ గుంటను ముసల్మానులకు నష్టం కల్గించుటకు అవిశ్వాసులు తీసి దానిని కనిపించకుండ కప్పిపుచ్చిరి. (ఒక అనుచరుడు ఆ మొలను నోటితో తీయగా వారి రెండు దంతములు ఊడిపోయెను. ఈ విషయం ఇంతకు ముందే ప్రస్తావనకు వచ్చెను.) ఆ తరువాత మరి కొంత మంది అనుచరులు అమరులై పరిశుద్ధులైన హుజూర్ (స)పై పడిపోయిరి. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైనారని ప్రచారం మొదలైనది. కాని అవిశ్వాసుల ఒత్తిడి వలన వెనుకకు తగ్గిన అనుచరుల సమూహం అవిశ్వాసులు వెనుకకు తగ్గిన వెంటనే మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకున్నారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ గుంటలో నుండి బయటికి తీసుకవచ్చిరి. కొద్ది సమయం గడిచిన తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్పృహలోకి వచ్చిరి. వెంటనే హుజూర్ (స) నలువైపులకు అనుచరులను పంపించి ముసల్మానులందరిని ప్రోగు చేసిరి. ఆ తరువాత వారందరిని తీసుకొని ఆ పర్వతం అంచునకు చేరుకొనిరి.

ఇస్లాం సైన్యమునకు విజయం లభించిన తరువాత తాత్కాలిక అపజయం కల్గుటకు గల కారణం, వారిలో గల కొందరు సైనికులు (ఈ ఫలితాన్ని శ్రద్ధగా ఆలకించాలి. ఈ ఫలితాన్ని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) వెల్లడిస్తున్నారు. ) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమునకు భిన్నముగా వ్యవహరించడం. హుజూర్ (స) ఆదేశానికి అనుగుణముగా నడుచుకొనుటకు బదులు వారు తమ అభిప్రాయానికి అనుగుణముగా నడుచుకున్నారు. ఒకవేళ వారు హృదయ కదళికలను నరాలు అనుసరించినట్లు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినచో, ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్క ఆదేశంపై ప్రపంచీకులందరు తమ ప్రాణాలను లెక్కచేయకుండా అర్పించుటకు సిద్ధముగా ఉన్నచో, మేము విజయము సాధించినను, హతమార్చబడినను మీరు మాత్రం ఈ సంధును వీడకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినట్లుగా నడుచుకుంటూ ఒకవేళ వారు అక్కడి నుండి కదలకుండా ఉన్నచో శత్రువులకు మరల దాడి చేయు అవకాశం లభించేది కాదు, ఆపై ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులకు ఎలాంటి నష్టం వాటిల్లేది కాదు. కావున అల్లాహ్ తాలా ముసల్మానులకు ఈ సూక్తిలో ఈ విధముగా హెచ్చరిస్తున్నాడు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా అనుసరించని వారు, తమ అభిప్రాయాలకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలపై ప్రాముఖ్యత నిచ్చువారు వారిపై ఏదేని విపత్తు వచ్చునని లేదా వారు ఏదేని భయంకరమైన దేవుని శిక్షకు గురిఅవుతారని భయపడవలెను. ఒక విధముగా ఈ సూక్తిలో ఒకవేళ మీరు సఫలీకృతులు కావాలని కోరుకున్నచో ఒకే సంజ్ఞకు నిలబడుటను, ఒకే సంజ్ఞకు కూర్చొనుటను అలవాటు చేసుకోవాలి. ఈ స్ఫూర్తి ఉన్నంత కాలం ముసల్మానులు సజీవంగా ఉంటారు, ఈ స్ఫూర్తి కనుమరుగైన రోజు ఇస్లాం ధర్మము మిగిలియుండును కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను లెక్కచేయని వారి గొంతును అల్లాహ్ తాలా హస్తము నలిపి చేయును. (తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 410-412).

నేడు ముసల్మానుల పరిస్థితిని కూడ పై విధముగానే చూడవచ్చును. ముసల్మానుల నుండి అల్లాహ్ తాలా సహాయ సహకారములు దూరమైనాయి. అవతరించవలసిన మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించవలెను, వారికి నా సలాంలు తెలుపవలెను. వారిని న్యాయనిర్ణేతగా, ధర్మకర్తగా స్వీకరించుము వంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములకు నేడు వీరు అర్థాలను కనుగోనుచున్నారు. దీని పర్యావసానంను కూడ మనము చూస్తూనే ఉన్నాము. కావున ఇందులో అహ్మదీయులకు కూడ ఒక గుణ పాఠము, ఒక హెచ్చరిక గలదు. అదేమనగా మసీహ్ మౌవూద్‌ను స్వీకరించిన తర్వాత సంపూర్ణ విధేయత ప్రదర్శించినప్పుడే సఫలములు, విజయములు లభించును. ఎంత వరకు తమ విధేయత ప్రమాణములు గలవో ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

అబూసుఫ్యాన్‌తో పాటు అక్రమ ఉన్నట్లు ముందుగానే






ప్రస్తావించబడింది. ఇతర కథనాల ఆధారముగా హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) అమ్రూ బిన్ ఆస్ ఆ సంధు ద్వారా వచ్చి ముసల్మానులపై దాడి చేసినట్లు ప్రస్తావించిరి. కాని మరికొన్ని కథనాలలో మరొక అనుచరుని నామము గలదు. ఈ విషయమును గూర్చి ఇక్కడి రిసర్చ్ సెల్ మరి కొన్ని చరిత్ర పుస్తకాలను ఆధ్యాయణం చేయగా ఖాలిద్ బిన్ వలీద్‌తో పాటు అక్రమాయే దాడి చేసినట్లు ఆధారాలు లభించాయి. (షరఅ జర్కాని, సంపుటి2, పుట 412, ఘజ్వాయే ఉహద్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1996)

అదే విధముగా అవిశ్వాసులలో గల గుర్రపు సైనికులు అమ్రూ బిన్ ఆస్ నాయకత్వంలోనే దాడి చేసినట్లు కూడ మరి కొన్ని కథనాలు మనకు లభించును, (తారీఖుల్ ఖమీస్, సంపుటి 2, పుట 191, ఘజ్వాయే ఉహద్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2009)

ఈ సంధర్భముగా వారిట్లు తెల్పిరి. ఖాలిద్ బిన్ వలీద్ పర్వతపు సంధు ఖాలిగా ఉండడంను చూసి, గుర్రపు సైనికులతో మెరుపు దాడి చెసెను. వారి వెనుక అక్రమా బిన్ అబూ జహల్ వారిని అనుసరిస్తూ దాడిలో పాల్గొనెను. ఈ మూడు అంశాలకు ఒకే చోట పెట్టి చూసినచో హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ప్రస్తావనంను మరియు ఇతర చరిత్ర పుస్తకాలను ఈ విధముగా అర్థం చేసుకోవచ్చును. అదేమనగా అన్యారాధుల గుర్రపు సైన్యానికి అమ్రూ బిన్ ఆస్ ఆ సమయంలో నాయకత్వం వహిస్తున్నాడు. అనగా ఖాలిద్ బిన్ వలీద్, అక్రమా, అమ్రూ బిన్ ఆస్ ఈ ముగ్గురు ఈ దాడిలో పాల్గొన్నారు. ఈ కోణంలో చూసినచో కథనాలలో ఎలాంటి భేదాభికథనాలు మనకు కనిపించవు.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ అమరులయ్యే సంఘటణ ఈ విధముగా గలదు. ఖాలిద్ బిన్ వలీద్ అక్రా బిన్ అబూజహల్ దాడి చేయుచున్నప్పుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ బాణాలతో యుద్ధం చేయుచుండెను. కాని వారి బాణాలు అయిపోవడంతో వారు బర్ఛితో యుద్ధమం చేసిరి. చివరికి ఆ బర్ఛి కూడ విరిగిపోవడంతో వారు తమ ఖడ్గంతో యుద్ధము చేస్తూ అమరులైరి. వారిని అక్రమా బిన్ అబూజహల్ హతమార్చెను. వారు హతమార్చబడి క్రింద పడినప్పుడు శత్రవులు వారిని లాగుకెళ్ళారు, వారి శరీరాన్ని గుర్తుపట్టనంతగా ఖడ్గముతో గాట్లు పెట్టారు, బర్ఛితో వారి చర్మాన్ని చీల్చగా వారి ప్రేగులు బయటికి వచ్చాయి.

హ్రజత్ ఖవ్వత్ బిన్ జుబైర్ ఇట్లు తెల్పిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ పరిస్థితి ఈ విధముగా చేసినప్పుడు వారిని వెతుకుటకు నేను కూడ ఇతర అనుచరులతో కలసి వెళ్ళాను. వారే స్వయముగా మరల ఇట్లు తెలిపెను. ఎక్కడైతే ఎవరు నవ్వకోరో అక్కడే నేను నవ్వుకున్నాను, ఎక్కడైతే ఎవరు కునుకు తీయరో అక్కడే నేను కునుకు తీశాను, ఎక్కడైతే ఎవరు లోభి తనమును ప్రదర్శించరో అక్కడే నేను లోభితనమును ప్రదర్శించాను. ఇవి ఏమిటని వారిని అడుగగా వారిట్లు సమాధానమిచ్చిరి. నేను రెండు బుజాలు పట్టుకొని, అబూ హన్న రెండు కాళ్ళు పట్టుకొని అబ్దుల్లాహ్ బిన్ జుబైర్‌ను ఎత్తుకొని వస్తున్నాము. నేను నా లుంగితో వారి గాయాలను బంధించాను. మేము వారిని ఎత్తుకొని వస్తున్నప్పుడు కొందరు అవిశ్వాసులు ఒక ప్రక్కకు కనిపించిరి. ఆ సమయంలో వారి గాయాలకు కట్టిన నా లుంగి ఒక్కసారి ఊడి క్రిందపడింది. ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ ప్రేగులు బయటపడ్డాయి. శత్రువులు సమీపంలో ఉండడం వలన నా తోటి అనుచరుడు భయపడసాగెను. వెనుకకు తిరిగి చూడసాగెను. (ఇతడు ఇలా ఎందుకు భయపడచ్చున్నాడని) నేను అప్పుడు నవ్వుకున్నాను.

| హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు."<br>(ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

మరొక వ్యక్తి తన బర్ఛీని తీసుకొని ఎదురుగా వస్తుండెను. దానిని అతడు నా గొంతులో దింపుటకు తీసుకవస్తుండెను అంతలోనే నాకు ఒక కునుకు వచ్చినది, ఫలితముగా ఆ బర్ఛీ ప్రక్కకు త్రప్పుకున్నది.( ఇది కూడ ఒక రకముగా అల్లాహ్‌తాలా సహాయ సహకారము) ఆ తరువాత అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ కొరకు సమాధిని త్రవ్వుచున్న సమయంలో ఒక బండరాయి వచ్చేను, అది ఎంతకు పగలడం లేదు, అందుకని ప్రక్కనున్న లోయలోకి వెళ్ళితిమి. ఆ సమయంలో నా వద్ద విల్లు కూడ గలదు. ఆ విల్లు బంధించి యుండగా నేను దానిని విప్పి ఆ విల్లు అంచుతో వారికొరకు సమాధిని త్రవ్వినాను. కాని నా విల్లు చెడిపోకూడదని నేను జాగ్రతగా త్రవ్వి వారిని అక్కడే సమాధి చేసినాము. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 362-363, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ జుబైర్, వారి అనుచరులు విశ్వసనీయతతో ఆదేశ స్ఫూర్తిని అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించినట్లే మనందరిని కూడ అనుగ్రహించుగాకా! అదే తరహాలో ఆదేశమును మనము అర్థము చేసుకొని, సంపూర్ణ విధేయత వహించువారమగుదుము గాక! ఇదే విధముగా సదా అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుదుముము గాక!. (ఆమీన్).

నమాజుల తర్వాత నేనొక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. అనగా నాదిరుల్ హుస్నా కెనడా గారిది. వీరు 20 డిసంబర్ తేదీన 85 సం॥ల వయసులో సహజ మరణం పొందిరి. اناللهوانااليەراجعون- వీరు పుణ్యవంతులు, విధేయులు, మంచి స్వభావికులు. వారి ధన త్యాగములు చాలా గొప్ప ప్రమాణము కలిగివుండెను. వీరు వసియ్యత్ కూడ చేసిరి. వారి వెనుక భార్యతో పాటు ఒక కుమారుడు వున్నారు. వీరు అహ్మదీయులు కాలేదు. వీరు అబ్దుర్రహూఫుల్ హుస్నా కుమారులు. వీరు 1938లో తమ సోదరుడైన మునీరుల్ హుస్నా బైఅత్ చేసిన తరువాత బైఅత్ చేసిరి. అబ్దుర్రహూఫ్ గారు కూడ పావనవంతులు, మౌనస్వభావం గలవారు, దైవభీతి గల వ్యక్తులు. హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) సిరియా పర్యటన చేసిన సమయంలో అబ్దుర్రహూఫ్ హుస్నా గారి ఇంట్లో ఒక రాత్రి భోజనం చేయుటకు వెళ్ళిరి. నాదిరుల్ హుస్నా గారిలో కూడ తన తండ్రి గుణగణాలు గలవు. వీరు కూడ వినయం, వినమ్రతలో ఉన్నత ప్రామాణికమును ప్రదర్శించారు.

కెనడా అమీర్ సాహెబ్ ఈ విధముగా వ్రాసారు. మస్జిద్ బైఅతుల్ ఇస్లాం నిర్మించిన తరువాత ప్రతి శుక్రవారం క్రమం తప్పకుండా ఒక డ్రైవర్‌ను తీసుకొని నాలుగు గంటలు ప్రయాణం చేసి నమాజ్‌కు వచ్చేవారు. మరల అదే రోజు తన స్వగ్రామమైన సుద్‌బురి చేరుకునేవారు. జుమా తరువాత విశ్రాంతి తీసుకొని మరుసటి రోజు ఇంటికి వెళ్ళవచ్చును కదా అని వారికి పదే పదే సలహా ఇవ్వడం జరిగింది, కాని వారు ఎంతో వినయంతో ఏదో ఒక కారణం చెప్పి తిరిగి ఇంటికి వేళ్ళిపోయేవారు. జమాఅత్‌పై ఎలాంటి భారం పడకూడదనేది వారి భావన. ఈ విధానాన్ని వారు తమ చివరి అనారోగ్యము వరకు కొనసాగించిరి. పైగా చాలా సంవత్సరాలు మస్జిద్ బైఅతుల్ ఇస్లాంకు ముఅజ్జన్‌గా (అజాన్ ఇచ్చువారిగా) కూడ పనిచేశారు. వీరు అజాన్ కూడ చాలా బాగా ఇచ్చేవారు, వీరి లయ అద్భుతముగా ఉండేది. ఎంతో భావోద్వేగమును కల్గి ఉండేవారు, అజాన్ ఆలకించువారికి కూడ ఒక విచిత్ర అనుభూతి కలిగేది.

క్రీ॥శే॥ గారి అహ్మదీయేతర శ్రీమతి సుమియా గారిట్లు వ్రాసిరి. అల్లాహ్ తాలా నాదిరుల్ హుస్నా సాహెబ్‌కు తన విశాలమైన స్వర్గంలో

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"**<br>**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

స్థానమిచ్చుగాకా!, వారు తమ కుటుంబ మరియు జమాఅత్ సభ్యుల కొరకు ఎంతో మంచివారు, చక్కనివారు, స్వచ్ఛతగలవారు, న్యాయబద్ధులుగా ఉండేవారు. ఆపదలోఉన్న వారి అవసరాలను తీర్చుటకు ప్రయత్నించేవారు. వారి పట్ల ఎంతో ప్రేమగా వ్యవహరించేవారు. వారు ఒక అహ్మదీయేతర పేద మహిళకు చాటుగా సహాయం అందించేవారు. ఆ మహిళను ఎప్పుడు మేము కలుసుకోవడానికి వెళ్ళిన కూడ నాదిర్ సాహెబ్ ముందుగా బజార్‌కు వెళ్ళి వారి ఇంట్లోకి కావాలసిన నిత్యవసర సరుకులను కొనుగోలు చేసి తీసుకవచ్చేవారు. ఆతరువాతనే నాదర్ సాహెబ్ వారి ఇంటికి వెళ్ళేవారు. ఈ పరంపర వీరి మరణం వరకు కొనసాగింది. తన అనారోగ్యంపై ఇంతగా సహనం వహించు ఇలాంటి వ్యక్తిని నేను జీవితంలో ఎక్కడ చూడలేదు. ఎల్లప్పుడు అల్ హందిల్లిల్లాహ్ అనే పదాలు వారి పెదాలపై ఉండేవి. దైవభీతితో కూడిన వారి నిండి మనస్సుతో అల్లాహ్‌ను కోరికలు కోరేవారు. ఐదుపర్యాయపు నమాజ్‌లను, తహాజ్జుద్ నమాజ్‌లను క్రమం తప్పకుండా సలుపేవారు. వారితో పరిచయం ఉన్న ప్రతి వ్యక్తికి వారి సద్గుణాలను గూర్చి తెలుసు.

ముఅతజిఖ్‌జిఖ్ గారు కెనడా నుండి ఈ విధముగా వ్రాసిరి. సిరియాలో నివాసం ఉంటున్న సమయంలో నాదిరుల్ హుస్నా గారిని గూర్చి విన్నాము. హుస్నా కుటుంబం జమాఅత్ పట్ల చూపించు వినయ విధేయతలకు ఒక ఆదర్శం. కెనడా చేరుకున్న తరువాత నాదిరుల్ హుస్నా గారితో పరిచయం మస్జిద్‌లోనే జరిగినది. వీరు చాలా పుణ్య స్వభావం, నవ్వు ముఖంను కల్గి యుండిరి. వారితో నేను సంభాషించునప్పుడు వారికి ఖిలాఫత్ పట్ల ఉన్న అభిమానం మరియు మస్జిద్‌లో మిత్రులను కలుసుకునే విధానం నన్ను ఎంతోగానో ప్రభావితం చేశాయి. నమాజ్‌ల పట్ల గల వారి శ్రద్ధ మా అందరికి ఒక ఆదర్శం. వారి నుండి మనం ఒక పాఠంను నేర్చుకోవలెను. వారి మృతి తరువాత వారి భార్య మరియు వారి కుమారులు టోరాంటో వచ్చారు. నాకు జమాఅత్‌పరంగా వారికి సేవ చేయుభాగ్యం లభించింది. వారికి స్నానం చేయించు విషయంలో, వారిని సమాధిచేయు విషయంలో పాల్గొను అదృష్టం నాకు లభించినది. వారి శ్రీమతి నాకు ఇట్లు తెల్పిరి. మా ప్రాంతంలో మూడు మస్జిద్‌లు గలవు. ఇవన్నియు ముసల్మానుల మస్జిద్‌లే, అందరు నన్ను వీరి జనాజ మరియు సమాధిని గూర్చి ప్రశ్నించిరి. (వీరందరు అహ్మదీయేతరులు) కాని నేను వారు ఏ మస్జిద్‌లోనైతే నమాజ్ సల్పేవారో ఆ మస్జిద్ నుండియే వారి జనాజ బయలుదేరును, ఆ మస్జిద్‌వారే వారి జనాజను చదువించెదరని వారికి సమాధానమిచ్చాను. మరల ఈ ఖజఖ్ గారిట్లు తెల్పిరి. వీరిని సమాధిలోకి దించునప్పుడు మా పిన్నాన్న అల్ హాజ్ సామి ఖజఖ్ గారు చనిపోతున్న సందర్భములో తెల్పిన మాటలు నాకు గుర్తుకు రావడంతో నా కన్నులు కన్నీళ్ళతో నిండాయి. ఖజఖ్ గారి పిన్నాన చనిపోయేటప్పుడు ఖజఖ్ గారు వారి వద్దనే ఉన్నారు, ఆ సందర్భమును గూర్చి తెల్పుచూ ఖజఖ్ గారిట్లు తెల్పిరి. మాపిన్నాన చనిపోచున్నప్పుడు నేను వారి వద్దనే ఉన్నాను. వారు చనిపోవుటకు ఒక రోజు ముందు నాతో సయ్యదిహజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ పట్ల నాకు చాలా అభిమానం ఉన్నదని, నా జీవితపు చివరి క్షణాల వరకు నేను ఖిలాఫత్ పట్ల విధేయుడనై ఉంటానని ఖలీఫాకు తెలుపుమని నాతో రోదిస్తూ వేడుకున్నారు. బహుశా వారు మూడవ ఖలీఫగారి కాలంలో మృతి చెంది ఉంటారు. మొత్తానికి వారు ఎప్పుడు మరణించినను వారి పదాలు మాత్రము ఈ విధముగానే గలవు. మరల ఖజఖ్ గారిట్లు వ్రాసిరి. నాదిరుల్ హుస్నా గారి విషయంలో కూడ నాకు ఈ అభిప్రాయమే కల్గింది. వీరు కూడ ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలను కల్గిఉండేవారు. ఇలాంటి వారినే అల్లాహ్ తాలా ఈ వాక్యము బలపరుస్తుంది. మినల్ మోమినీన రిజాలున్ సదఖూ మా అహదుల్లాహా అలైహి, ఫమిన్ హుం మన్ ఖజా నహబహు వ మిన్ హుం మన్ యంతజిర్ వమా బద్దలూ తబ్‌దీలా (అల్ అహ్‌జాబ్ :24)

మరల ఖజఖ్ గారిట్లు వ్రాసిరి. ఖలీఫాలతో నాదిరుల్ హుస్నా జ్ఞాపకాలు చాలా ఉన్నాయి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి)1955లో సిరియా పర్యటనకు వెళ్ళిరి. వారికి హుజూర్‌గారితో ప్రయాణించే అదృష్టం లభించినది. మే3,1955లో సిరియా అహ్మదీయులతో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఒక సమావేశంను ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) వారితో అరబీలోనే ప్రసంగించిరి. అట్టి చారిత్రాత్మక ఘట్టమును గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) కూడ ఇట్లు ప్రస్తావించిరి. ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశం, ఈ రోజు ఇక్కడ ఏకమవడం ఒక చారిత్రాత్మక ఘట్టం. అందుకు గల కారణమేమనగా, నేటి నుండి అర్థ శతాబ్దంనకు ముందు మాలో అనేకులు ఇంకా జన్మించక ముందే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు **యదఊన లక అబ్దాలు షామి వ ఇబాదుల్లాహి మినల్ అరబి** అనే దైవావాణి అందినది. అరబ్ మరియు సిరియా ప్రజలలో గల దేవుని పుణ్యాత్ములు మీ కొరకు దుఆ చేయుదురు. నేడు మీరు ఇక్కడ ఏకం కావడంతో (హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) అక్కడ ఉన్నటువంటి సిరియా అహ్మదీయుల నుద్దేశించి నేడు మీరు ఇక్కడ ఏకం కావడంతో అని అన్నారు) ఈ దేవుని ఆ వాణి పూర్తిగావించబడింది.

ఈ ప్రయాణ సందర్భములో హజ్రత్ ముస్లేహ్ మౌవూదఖఖ్ (రజి) తో నాదిరుల్ హుస్నా గారు దిగిన కొన్ని ఫోటోలు కూడ నాదిరుల్ హుస్నా గారి వద్ద గలవు. ఇక్కడ తబ్షీర్ శాఖలో పని చేస్తున్న నాదిరుల్ హుస్నా గారి సోదరి కుమారుడు అమ్మారుల్ మిస్కి గారిట్లు వ్రాసిరి. వీరు లండన్‌లోనే ఉంటారు. నాదిరుల్ హుస్నా గారికి హజ్రత్ చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్ గారికి చాలా దగ్గరి సన్నిహితం ఉండేది. వీరు హజ్రత్ చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్‌గారి ఒక పుస్తకమును అరబీలోకి కూడ అనువాదించిరి. జమాఅత్‌తో వీరికి ఒక పటిష్ట అనుబంధము ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాలను తక్కువ చేయు ఎలాంటి పదాలను వీరు భరించేవారు కాదు. ఒకసారి వీరు తన ఇద్దరు సోదరులతో ఒక అహ్మదియేతరున్ని పరామర్శించుటకు వెళ్ళిరి. ఆసమయంలో సిరియాలో ప్రసిద్ధి గాంచిన ధార్మిక పండితుడు షేకుల్ బాని కూడ తన శిష్యులతో కలసి అక్కడే ఉండెను. అతనికి నాదిరుల్ హుస్నా గారు మరియు వారి సోదరులు అహ్మదీయులనే విషయం కూడ తెలుసు. అందువలన వారు అహ్మదీయులు మరియు ఇతర మౌల్వీల మధ్య ఉన్న భేదాభిప్రాయాలను గూర్చి చర్చించడం ప్రారంభించిరి. వారిలో ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కించపరుస్తూ ఏవో పదాలు పలికాడు. అప్పుడు మా మామగారు నాదిరుల్ హుస్నా గారు ఎంతో ఉద్వేగంతో నిలబడి మీలో ఎవరికైన ధైర్యం ఉన్నచో నాతో వాగ్వివాదానికి రండి అని గట్టిగా పిలిచెను. అక్కడ వాస్తవానికి వీరు ముగ్గురు సోదరులే ఉండిరి. కాని షేకుల్ బాని శిష్యులు మాత్రం 15 మంది వరకు ఉండిరి. వారిలో ఎవరికి కూడ వాగ్వివాదానికి వచ్చుటకు ధైర్యం చాల లేదు. పైగా వారు వాగ్వివాదం చేయుటకు బదులు గోడవ చేయుట ప్రారంభించి ఆ ముగ్గురిపై దాడి చేయుటకు ప్రయత్నించిరి. కాని పరామర్శించుటకు వచ్చినవారు వారి ఇరువురి మధ్యలో చేరి వారిని వేరు చేసిరి. వీరు చదువుకునే రోజులలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశాన్ని చేరవేయు ఏ అవకాశాన్ని కూడ జారవిడుచుకోలేదు. పాఠశాల విద్యనభ్యసించిన తరువాత మెకానికల్ ఇంజనీర్ చదువుటకు అమెరికాకు వెళ్ళిరి. చివరి సంవత్సరములో యూదులతో ధార్మిక సిద్ధాంతాలపై చర్చించడం ప్రారంభించెను. వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారు అనగా ఆ యూదులు ప్రిన్సిపల్ వద్దకు వెళ్ళి నాదిరుల్‌హుస్నా గారిని కాలేజి నుండి తీసివేయాలని లేనిచో ఇతని చదువు పూర్తి కాకుండ ఉండుటకు మేము ఒక ఆరోపణ చేయుదుమని పట్టు బట్టిరి. మొత్తానికి ప్రిన్సిపల్ సలహా మేరకు హుస్నా గారు స్వయముగా అమెరికాను వీడి కెనడాలో గల కాలేజిలో చేరిరి. వారి దృష్టియంతయు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖలీఫాల పుస్తకాలపై ఉండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అరబి పుస్తకాలను వారు తమ కంఠంతో చదివి రికార్డు చేయించుకున్నారు. ఉర్దు భాషను నేర్చుకొనుటకు కూడ ప్రయత్నించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఫార్సీ పద్యాలను అరబి భాషలోకి అనువాదించేవారు. వారికి ఉన్నటు వంటి

అరబి మరియు ఆంగ్ల పరిజ్ఞానాన్ని అనువాదం కొరకు ఉపయోగించేవారు. మొదటి సంపుటిని అరబి భాషలోకి అనువాదించు కమిటిలో కూడ వీరు ఉన్నారు. ఇస్లాం వ్యతిరేకుల సమాధానల కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాలను ఆధారం చేసుకొని వారు అరబి భాషలో చాలా పుస్తకాలను రచించారు. వాటిలో ఒక పుస్తకం పేరు "సర్వోన్నతుడైన సందేశహరుడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ గూర్చి గత భవిష్యవాణులు". ఇస్లామీయ పుస్తకాలతో కూడిన వారికి ఒక స్వీయ గ్రంథాలయము కూడ గలదు. దీనిని గూర్చి వారు నేను మరణించిన తరువాత ఇది జమాఅత్‌కు చెందునని వీలునామ కూడ వ్రాసారు.

అబ్దుల్ ఖాదిర్ ఔదే గారిట్లు వ్రాసిరి. వీరు జమాఅత్‌ను పరిచయం చేస్తూ అనేక పుస్తకాలను రచించారు. ఆ పుస్తకాలను స్వంత ఖర్చులతో ప్రింటింగ్ చేయించారు. జమాఅత్ పట్ల, ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమాభిమానాలు గల ఎంతో వినమ్రత పూరిత వ్యక్తులు వీరు. చందాల ప్రాధాన్యతను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించేవారు.

అబ్దుర్రజ్జాఖ్ ఫర్రాజ్ గారు మురబ్బి సిల్‌సిలా మరియు జమిఅ అహ్మదియ్య కెనడా ఉపాధ్యాయులు ఇట్లు వ్రాసిరి. వీరు ఎంతో సహనం పాటించువారు, కృతజ్ఞత భావం గలవారు. వీరు చివరి కొన్ని సంవత్సరముల వరకు తమ అనారోగ్యం వలన ఆహారంను నోటి నుండి తీసుకునేవారు కాదు. కేవలం వారికి మిషన్ ద్వారా వారి కడుపులోకి ఆహారాన్ని పంపేవారు. అట్టి పరిస్థితులలో కూడ వీరు ప్రయాణం చేసి జుమా నమాజ్ కొరకు మస్జిద్ వచ్చేవారు. సిరియాలో పరిస్థితులు దారుణంగా మారడం వలన అరబ్ అహ్మదీయులు కెనడాకు వచ్చినచో వీరు వారిని ఎంతో ఆప్యాయతతో స్వాగతించేవారు. జమాఅత్‌తో అనుసంధామై ఉండాలని సూచించేవారు. ఈ దేశంలో తమ పిల్లలను కాపాడుకొను ఒక మంచి మార్గం జమాఅత్‌తో ముడిపడి ఉండడం మరియు మస్జిద్‌కు అనుసంధానం చేసుకోవడమేనని సూచించేవారు.

కెనడా మురబ్బి ముస్లేహ్ ఉద్దీన్ శంబూర్ గారు ఇట్లు వ్రాసిరి. నాదిరుల్ హుస్నా గారు ఖలీఫ గారి జుమా ప్రసంగాలను ఆలకించి తరువాత మరల చదువుకొనుటకు వాటిని ప్రింట్ తీయించుకునేవారు. ఆ తరువాత వాటిని ఒక ఫైల్‌లో భద్రపర్చేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అరబి పుస్తకాలను మరియు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) తఫ్సీరే కబీర్ 10 సంపుటల అరబి అనువాదంను తన కంఠంతో రికార్డు చేయించి తన ఇంట్లో భద్రపర్చుకున్నారు. జుమా కొరకు వస్తూ, పోతూ ఉన్నప్పుడు వాటిని వినేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మాహుల్లాహ్ తాలా ఖుర్ఆన్ పాఠములు అరబి భాషలో ఎం,టి,ఏ లో ప్రసారం కావడం ప్రారంభించగా వాటిని కూడ రికార్డింగ్ చేసుకునేవారు. తమవద్ద భద్రపర్చుకునేవారు. నేను ఎన్నో మార్లు వారి ఇంటికి వెళ్ళాను. నేను అక్కడ బస చేసిన ప్రతి సారి నమాజ్ ఫజర్ కంటే రెండు మూడు గంటల ముందు ఏడవడం, ప్రాదేయపడడంను నేను వినేవాడిని. ఒకవేళ వారు టీ.వి చూడదలచినచో కేవలం ఎం.టి.ఏ ను మాత్రమే చూసేవారు. లేదా వార్తలను వినేవారు. ఒకసారి వారి ఎం.టి.ఏ చెడిపోయినది. వెంటనే సరి చేయాలని వారు కబురు పంపిరి. ఎందుకనగా అది లేకుండా నేను లేను అని వారు పదే పదే తెలుపేవారు. వీరు నమాజ్‌లో **అల్లాహుమ్మ అత్‌మిమ్ అలైన నిఅమతల్ ఖిలాఫతి** అను దుఆను పదే పదే పఠించేవారు. ఓ అల్లాహ్ ! ఖిలాఫత్ శుభములనుండి ఉత్తమ ప్రయోజనాలను పొందు భాగ్యమును మాకు కల్పించుము. వారు ఈ దుఆ చదివిన ప్రతిసారి ఏడ్చివారు. ఇలా నా కన్నుల ముందు ఎన్నో సార్లు జరిగిందని శంబూర్‌గారు తెల్పిరి.

అల్లాహ్ తఆలా మృతుని స్థాయి అంతస్థులను పెంచుగాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరుటకు వారి కుమారుడు, భార్యను అనుగ్రహించుగాక! వారి కుటుంబము కొరకు వారు చేసిన దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదించుగాక!

(12వ పేజి తరువాయి) లేదా మరే విధముగా కూడ వారు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపరు. ఆనంద సమయాలలో అల్లాహ్ తాలా మన నుండి ఏమి ఆశిస్తున్నాడు అనే విషయాన్ని పూర్తిగా మరచిపోతుంటారు.

అలాంటప్పుడు అల్లాహ్ తాలా పట్ల మానవుడు ఏ విధముగా ఉపకారిగా మారును. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అన్ని సందర్భాలలో మనకు మార్గదర్శనం చేయడం జరిగింది. క్రమశిక్షణను నేర్పించడం జరిగింది. కావున వారు (అ) ఇట్లనిరి. అల్లాహ్ తాలా పట్ల ఉపకారిగా మారు విధానమేమనగా, అతని ఉపకారములను అనుక్షణం గుర్తుచేసుకుంటూ, అతనిని నీవు నీ కన్నులతో వీక్షించుచున్న భావన కలుగు స్థాయికి చేరుకోవలెను. ఇదే ఒక స్వచ్ఛమైన విశ్వాసి లక్షణం. అల్లాహ్ తాలా మనలో ఈ స్థితిని ఏర్పచ్చుకొను అనుగ్రహమును కల్పించుగాకా!. కేవలం కృతజ్ఞతలకే పరిమితం కాకుండా మనము నిస్వార్థముగా, స్వచ్ఛతతో, పూర్తి అభిమానంతో, అతని సౌందర్యమును, అతని సానుభూతులను తలచుకుంటూ అతనిని ఆరాధించు అవకాశం కల్పించూ గాకా!,

ఈ విషయాలను తెలియపర్చుటకు మరి కొన్ని ఉపదేశాలను మీ ముందు ప్రస్తావించెదను. ఈ విషయమును గూర్చి తెల్పుచూ మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " తన పట్ల, తన ప్రాణుల పట్ల న్యాయముగా వ్యవహరించుమని అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. అనగా దేవుని హక్కులను, అతని ప్రాణుల హక్కులను నెరవేర్చుము. ఒకవేళ సాధ్యమైనచో న్యాయము చేయకూర్చడమే కాకుండా ఉపకారం చేయుటకు ప్రయత్నించుము. అనగా విద్యుక్త ధర్మమును మించిన స్వచ్ఛతతో అతనిని నీవు చూచునట్టి స్థాయిలో దాసత్వంను అవలంభించుము." ఫరజ్ నమాజ్‌లను అల్లాహ్ తాలా నిర్దేశించినాడు. ఐదు పర్యాయపు నమాజ్‌లు, పర్వదిన నమాజ్‌ను విధిగావించినాడు. ఉపకారము అనగా అతడు విధించిన ఫరజ్ నమాజ్‌ల హక్కులను చెల్లించుతూ నవాఫిల్ నమాజ్‌ల వైపు కూడ ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. స్మరించడంను, స్మృతించడంను కూడ మానవుడు అలవాటు చేసుకోవాలి. " హక్కులను మించి ప్రజలతో సద్భావన దృక్పథంతో వ్యవహరించాలి. ఒకవేళ అంతకు మించిన సామర్థ్యమున్నచో నిస్వార్థముగా, నిరాపేక్షణతో దేవున్ని ఆరాధిస్తూ, రక్త సంబంధీకుల వలే దేవుని ప్రాణులతో వ్యవహరించవలెను."

(షఅనే హఖ్, రూహాని ఖజాయిన్ సంపుటి 2, పుటూ 361-362)

మరల మానవ సేవను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను ప్రస్తావిస్తూ మరొచోట వారిలా తెల్పిరి. "తమ సోదరులతో, మానవ సమాజంతో న్యాయబద్ధముగా నడుచుకొనుము. మీ హక్కులను మించి ఏ మాత్రం కూడ వారి నుండి ఆశించకుము. ఎల్లప్పుడు న్యాయమును అనుసరించుము." వారిపై ఎలాంటి దౌర్జన్యము చేయకుము. నీ హక్కును మాత్రమే సేకరించుము. (తరువాత సంచికలో)

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

# ఈదుల్ ఫితర్ ప్రసంగము

నేడు పర్వదినం, ఆనందమయం. అల్లాహ్ తాలా మానవుని స్వభావాన్ని దృష్టియందుంచుకొని పర్వదినం జరుపుకొనుటకు ఒక రోజును నిశ్చయించినందున మనము అల్లాహ్ తాలా ఆదేశానుసారం సంతోషముతో పండుగను జరుపుకుంటాము. తమ బంధుమిత్రులతో కలసి ఆనందమయ వాతవరణంలో పండుగ జరుపుకోవాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అందరు కలసి మెలసి ఆనందాన్ని వ్యక్తపర్చుకునే సందర్భము కోసం అధికులు ఎదురు చూస్తుంటారు. ప్రపంచములో ఇతర జాతుల వారు కూడ తమ సంతోషమును వ్యక్తపర్చుకొనుటకు కొన్ని రోజులను నిర్ణయించుకున్నారు. కాని ఇస్లాంలో పర్వదినం జరుపుకొనుటకు ఏర్పడే సామూహికత వారు సంతోషంతో జరుపుకునే పర్వదినాలలో మనక కనిపించదు.

మనము ముసల్మానులమైనందున అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడమే గాకుండా అతని భక్తుల హక్కులను కూడ నెరవేర్చవలెను. తన దాసులపై బహిర్గతము చేయు దేవుని సౌందర్యము, ఉపకార విశిష్టతల వలన మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయుటకు మనము అతని దాసుల పట్ల కూడ సౌందర్యవంతముగా, ఉపకారకులుగా వ్యవహరించాలి.

ఎక్కడైతే ఆరాధనలతో పాటు దేవుని దాసుని హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించెదమో, అక్కడ తమ సోదరులతో అప్యాయత అనురాగాలతో వ్యవహరిస్తూ, ప్రేమ శాంతి సందేశాలను నలువైపుల వ్యాపింపజేయుటకు, సమాజంలో కూడ ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తూ, ఒకరు మరొకరి హక్కును చెల్లిస్తూ పర్వదినము యొక్క వాస్తవ సంతోషమును పొందువారలము కావలెను.

"దేవుడు మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు?. కేవలం మీరు మానవజాతి పట్ల న్యాయముగా వ్యవహరించుము, అంతకు మించి మీకు ఎలాంటి ఉపకారం చేయనివారికి కూడ మీరు ఉపకారం చేయుము. మరొక అడుగు ముందుకు వేస్తూ మీరు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము.'

అందుకే సాధ్యమైనంత వరకు వాటిని అనగా దాసుల హక్కులను చాలా పరిరక్షించాలి, కాపాడాలి. పొరపాటున కూడ ఇతరుల హక్కులను హరించువారిగా మానవుడు మారకూడదు. కావున అల్లాహ్ తాలా యొక్క ప్రాణుల హక్కులను కూడ పూర్తి స్థాయిలో చెల్లించాలనే నిబంధన విశ్వాసులకు గలదు. ప్రత్యేకించి వారికి అతి సమీపంలో ఉన్న వారి హక్కులను చెల్లించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారిని బాధ్యులను చేసెను. కేవలం ఆర్థిక హక్కులనే చెల్లించడం కాదు, మనోభావాల హక్కులను కూడ చెల్లించాలి.

కావున ఈ కోణంలో కూడ ఈ పర్వదిన వేడుకలో తమ కుటుంబీకుల, తమ బంధువుల, తమ తోటివారి, ఇతరుల హక్కులను చెల్లించుట వైపు అందరు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. ఎక్కడైనా ఎవరిపట్ల గాని ఏవైన మనస్పర్థాలు ఉన్నచో వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి. కఠినత్వంను దూరం చేసుకుంటు, మృదుత్వమును అలవర్చుకొనుటకు ప్రయత్నించాలి.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 జూన్ 2018 ( 16 ఎహ్సాన్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు పర్వదినం, ఆనందమయం. అల్లాహ్ తాలా మానవుని స్వభావాన్ని దృష్టియందుంచుకొని పర్వదినం జరుపుకొనుటకు ఒక రోజును నిశ్చయించినందున మనము అల్లాహ్ తాలా ఆదేశానుసారం సంతోషముతో పండుగను జరుపుకుంటాము. తమ బంధుమిత్రులతో కలసి ఆనందమయ వాతవరణంలో పండుగ జరుపుకోవాలని మానవుని స్వభావం కోరుకుంటుంది. అందరు కలసి మెలసి ఆనందాన్ని వ్యక్తపర్చుకునే సందర్భము కోసం అధికులు ఎదురు చూస్తుంటారు. ప్రపంచములో ఇతర జాతుల వారు కూడ తమ సంతోషమును వ్యక్తపర్చుకొనుటకు కొన్ని రోజులను నిర్ణయించుకున్నారు. కాని ఇస్లాంలో పర్వదినం జరుపుకొనుటకు ఏర్పడే సామూహికత వారు సంతోషంతో జరుపుకునే పర్వదినాలలో మనక కనిపించదు.

అదే విధముగా ఇస్లామీయ పండుగలలో, సంతోషకర దినములలో ఉన్న వ్యత్యాసం ఏమనగా ఆ రోజు పండుగ ప్రసంగం ఉంటుంది. పండుగ నమాజ్ కూడ ఉంటుంది. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు పర్వదిన ప్రసంగమును వినిపించి ఇలా తెల్పిరి. ప్రజలు పర్వదినమును జరుపుకొను ఆనంద సందర్భములో దేవునిని కొలుచుచు అతనిని ఆరాధించుటకు ఏకం కావలెను. అల్లాహ్ తాలా మానవునికి రెండు బాధ్యతలు అప్పగించెను. ఆ రెండు బాధ్యతలు ఏమిటి? ఒకటి దేవుని హక్కులను నెరవేర్చడం, మరొకటి దేవుని దాసుల హక్కులను నెరవేర్చడం. అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడం కోసం మనము సాధారణముగా ప్రతిరోజు 5 పర్యాయములు నమాజ్‌లు సల్పుటకు ప్రత్యేక శ్రద్ధను కనబర్చుతుంటాము. కాని పండుగ రోజు మనము మన ఆనందమును వ్యక్తపర్చడం కోసం 6 పర్యాయములు నమాజ్‌లను సల్పవలసి ఉంటుంది. ఆటపాటలు లేకుండా ఆరాధనలకు ప్రత్యేకం చేసే పండుగ ఇదేమి పండుగ అని ఒక ప్రాపంచీకులు ప్రశ్నిస్తుంటారు. కాని ఒక విశ్వాసి మాత్రం అల్లాహ్‌తాలాను ఆరాధించడంలోనే, అతనికి కృతజ్ఞతలు తెలియజేయడంలోనే అసలైన సంతోషం ఉన్నదని భావిస్తాడు. అతడు మనకు ఈ సంతోషకరమైన క్షణాలను అనుగ్రహించినందున మనము అతనికి కృతజ్ఞతలు తెలుపాలని ఆలోచిస్తాడు. అదే విధముగా అతని దాసుల హక్కులను నెరవేర్చాలని చూస్తాడు. తమ సంతోషమును తమ బంధువు మిత్రులతో కలపి జరుపుకోవాలని చూస్తుంటాడు.

ఆ రోజు మనపై ఆరు నమాజ్‌లు విధించబడుతాయి. నమాజ్‌లతో పాటు సూరహ్ పాతిహాను కూడ మనము అధికముగా పఠిస్తాము. సూరహ్ ఫాతిహ్ నమాజ్‌లోని ప్రతి రకాత్‌లో తప్పనిసరిగా పఠించాల్సి ఉంటుంది. సూరహ్ ఫాతిహాలో మనము అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ అని పఠించినప్పుడు, వీటి ద్వారా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుచున్నప్పుడు అది అల్లాహ్‌ను స్తోత్రించడమనబడును. అతని కీర్తిని, వైభమును కొనియాడినట్లగును. సాధారణ రోజులలో మనము ఫరజ్ మరియు సున్నత్ నమాజ్‌లలో 32 సార్లు సూరహ్ ఫాతిహ్ అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌ను పఠించడం జరుగుతుంది. అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపడం జరుగుతుంది. కాని పండగ రోజు 34 సార్లు అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్‌ను పఠిస్తూ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుంది. నవాఫిల్ సల్పేవారు ఇంకా అధికముగా పఠిస్తుంటారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: " అల్ హంద్ లిల్లాహి అనే పదాలలో ముసల్మానులకు ఈ విధముగా బోధించడం జరిగింది. మీ ఆరాధ్యదైవము ఎవరిని వారిని ప్రశ్నించినప్పుడు, వారిని అడిగినప్పుడు ప్రతి ముసల్మాను వ్యక్తి తాను విధిగా ఇవ్వవలసిన సమాధానమేమనగా, సమస్త స్తోత్రములన్నియు ఎవరికి ప్రత్యేకించబడినవో అతడే నా ఆరాధ్యదైవము. అతని ద్వారా ప్రదర్శింపబడని శక్తి, సంపూర్ణత అనేది ఏమియు లేదు. " (తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 1, పుట 82, అనుబంధము) అనగా అన్ని రకాల శక్తులు, మహాత్యములు కేవలం అతని నుండే ప్రదర్శించబడుతాయి. అతనికొరకే ప్రత్యేకించబడ్డాయి.

మరల అల్ హమ్‌దు లిల్లాహ్ యొక్క వాస్తవమును తెల్పుతూ మరొక ఇట్లనిరి: మరొక చోట వారు సూరహ్ ఫాతిహా ఆధ్యాయమును విశ్లేషిస్తూ వారిలా తెల్పిరి. "అల్ హంద్ లిల్లాహి.... అనగా, అన్ని రకాల పొగడ్తలు, స్తోత్రములు కేవలం అతనికే చెందును. అతని నామము అల్లాహ్. అల్ హమ్‌దు లిల్లాహ్ నుండి ఈ వాఖ్యాము ఎందుకు ప్రారంభించబడినదనగా, అల్లాహ్ తాలా యొక్క ఆరాధాన ఆత్మయొక్క ఉత్సాహం, ఆకర్షనతో ముడిపడి యున్నది. ఎప్పటి వరకైతే ఒక వ్యక్తి అన్ని రకాల ప్రత్యేకతలు కల్గినవాడై ఉండనంత వరకు, అతనిని కలసినప్పుడు మనస్పూర్తిగా కొనియాడాలనే కోరిక కలగనంత వరకు ప్రేమా అభిమానంతో నిండిన ఆ ఆకర్షన అతనిపట్ల స్థిరపడదు." ఒకవేళ మానవుడు దృష్టి సారించినచో అసలైన పొగడ్తలు కేవలం అల్లాహ్ తాలా కొరకే వెలువడుతాయని గుర్తించును. ఎందుకనగా అతడే ప్రత్యేకతలన్నింటికి అర్హుడు. మరల ఇట్లనిరి. " సంపూర్ణమైన కీర్తనలు రెండు విధాల ప్రత్యేకతలు గలవారి కొరకే వెలువడుతాయి. ఒకరు చాలా అందముగా ఉన్నవారి కొరకు, మరొకరు అధిక ఉపకారి కొరకు." ఈ విషయాలు ఉన్నప్పుడే వారి కొరకు మనస్పూర్తిగా పొగడ్తలు వెలువడును. ఒకరు అందముగా ఉన్నవారు, సౌందర్యముగా ఉన్నవారు. మరొకరు ఉపకారులు. అప్పుడే మానవుడు వారిని పొగడును, వారికి కృతజ్ఞతలు తెలుపును. మరల ఇట్లనిరి: " ఒకవేళ ఎవరిలోనైన ఈ రెండు ప్రత్యేకతలు ఉన్నచో వారికోసం మనస్సు ఆకర్షింపబడుతుంది. పవిత్ర ఖుర్ఆన్ తెల్పునది కూడ ఇదే. అల్లాహ్ తాలా తన రెండు ప్రత్యేకతలను సత్యము కోరువారి కోసం ప్రదర్శించును. ఫలితముగా అట్టి అసాధారణమైన శక్తి వైపు ప్రజలు ఆకర్శితులవుదురుగాకా!," సౌందర్యము, ఉపకారం అల్లాహ్ తాలా విశిష్టతలు. ఇవి ప్రజలపై బహిర్గతమై ప్రజలు దేవుని వైపు ప్రేమాభిమానాలతో ఆకర్శితులు కావలని పవిత్ర ఖుర్ఆన్ కూడ కోరుకుంటుంది. మరల ఇట్లనిరి: " ఆత్మపరమైన ఉత్సాహంతో, ఆకర్శనతో అతని దాసత్వంను స్వీకరించవలెను. " (అయ్యామే సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 247)

మరల వారిట్లు తెల్పిరి: " ఎందుకనగా అల్లాహ్ తాలా అన్ని విశిష్టతల సమూహకుడు, అందుకే అతనిలోనే అన్ని రకాల విశిష్టతలు కనిపించును. వీటి ద్వారా అతని సౌందర్యము కూడ బహిర్గతమగును. " ఎందుకనగా మనకు తెలిసినను, తెలియకున్నను విశిష్టతలన్ని అతనిలోనే ఉన్నాయి. అందుకే ఆ విశిష్టతలు ఏకం కావడం వలన అతని సౌందర్యము బహిర్గతమవుతుంది. " ఉపకార విషయమునకు వచ్చినచో అల్లాహ్ తాలా యొక్క ఉపకారపు ప్రయోజనం అందరి కన్న ఎక్కువగా మానవులకు చేకూరుతుంది. ఎందుకనగా దేవుని సర్వ ప్రాణుల నుండి మానవుడే ప్రయోజనము పొందుతుంటాడు. " (అయ్యామే సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 247-248)

మానవునిపై అల్లాహ్ తాలా ఉపకారములు అధికముగా ఉన్నాయి. అల్లాహ్ సృష్టించిన ప్రాణులన్ని మానవునికి ప్రయోజనం చేకూర్చడం కోసమే సృష్టించబడినవి. తనకు నచ్చినచోట ఆయా ప్రాణుల నుండి ప్రయోజనం పొందవచ్చును. అతని విశిష్టతలు సౌందర్యము వలన బహిర్గతమయ్యే ప్రయోజనాలు, ఉపకారము వలన బహిర్గతమయ్యే ప్రయోజనాలు వీటిని నుండి ఎక్కువగా మానవుడే ప్రయోజనం పొందుతున్నాడు. మానవునికే ప్రయోజనం చేకూరుతుంది. కావున మనము ఎంతగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెనో ఈ విషయం ద్వారా అర్థమవుతుంది.

కావున మనస్పూర్తిగా అతన్ని భక్తితో ఆరాధించడం మన విధి. మనము అతని స్వచ్ఛమైన భక్తులము కావాలని ఈ విషయాలు కూడ కోరుకుంటున్నాయి. అని ఆదేశాలకు అనుగుణముగా నడుచుకునేవారము కావలెను. అంతేగాకుండా ముసల్మానులైనందుకు అల్లాహ్ స్తోత్రములు స్మరించుచు, అతనికి కృతజ్ఞతలు తెలుపుట ఒక సాధారణ మానవుని కంటే మనపై అధికముగా గలదు.

మనము ముసల్మానులమైనందున అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చడమే గాకుండా అతని భక్తుల హక్కులను కూడ నెరవేర్చవలెను. తన దాసులపై బహిర్గతము చేయు దేవుని సౌందర్యము, ఉపకార విశిష్టతల వలన మనము అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలియజేయుటకు మనము అతని దాసుల పట్ల కూడ సౌందర్యవంతముగా, ఉపకారకులుగా వ్యవహరించాలి. మనము ఇలా నడుచుకున్నప్పుడే మనము అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ యొక్క భావమును సరిగా అర్థం చేసుకున్నవారమై, ఆ తరువాత వాటిని మన ఆచరణల ద్వారా ప్రదర్శించిన వారమగుదుము. ఎక్కడైతే ఆరాధనలతో పాటు దేవుని దాసుని హక్కులను నెరవేర్చుటకు ప్రయత్నించెదమో, అక్కడ తమ సోదరులతో అప్యాయత అనురాగాలతో వ్యవహరిస్తూ, ప్రేమ శాంతి సందేశాలను నలువైపుల వ్యాపింపజేయుటకు, సమాజంలో కూడ ప్రేమానురాగాలతో జీవనం కొనసాగిస్తూ, ఒకరు మరొకరి హక్కును చెల్లిస్తూ పర్వదినము యొక్క వాస్తవ సంతోషమును పొందువారలము కావలెను.

కావున మనము మన సంతోషాల సమయంలో కూడ ఇటువైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. కేవలం స్వయముగా సంతోషాలను అనుభవించడమే గాకుండా, సమాజంలో కూడ అందరికి సంతోషములు పంచువారలము కావలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. వారి ఉపదేశములు అనేకములుగా కలవు, కాని మనము ఏ స్థాయి మేరకు మన శక్తి సామార్థ్యలతో సౌందర్యము, ఉపకార విశిష్టతలను సాధించవచ్చునో తెల్పు వాటిలో నుండి కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. ఎవరేవరి ఏ మేర వరకు శక్తి సామర్థ్యములు ఉన్నవో ఆ స్థాయి వరకు ఆచరించుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా మనము నిజమైన పర్వదిన వేడుకలను ఆ స్థాయిలను సాధించుటకు ప్రయత్నించినప్పుడే జరుపుకున్న వారమగుదుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి: " అల్లాహ్ తాలాతో పావనమైన అనుబంధమును ఏర్పర్చుకోవడమే సత్కార్యమనబడును. అతని పట్ల గల అభిమానం నరనాలలో జీర్ణించుకపోవాలి. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా ఇన్నల్లాహ్ యఅమురు బిల్అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇతాయిజిల్ ఖుర్బా (నహల్ :91) అల్లాహ్‌తో

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ਖ਼ਾਦੀਯਾਨ
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 31 JAN 2019 Issue No. 05

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

న్యాయముగా వ్యవహరించడమనగా అతని అనుగ్రహములను గుర్తుచేసుకుంటూ అతనికి స్వచ్ఛమైన విధేయునిగా మారడమే. మరెవరిని కూడ అతనికి భాగస్వాములను చేయకూడదు. ఈ విషయంలో ప్రగతి సాధించుము అప్పుడే ఈ స్థాయి ఉపకార స్థాయి అనబడుతుంది. అంతేగాకుండా అతని అస్థిత్వంపై మనము స్వయముగా అతనిని చూచుచున్నామనే భావన కల్గునట్లు నమ్మకంను ఏర్పర్చుకోవాలి. నీతో సత్ప్రవర్తనతో వ్యవహరించని వారి పట్ల కూడ నీవు సత్ప్రవర్తనతో వ్యవహరించుము. అంతకు మించి నీపట్ల వ్యవహారించాలని కోరుకున్నచో సత్కార్యపు మరొక స్థాయి ఏమిటనగా దేవున్ని సహజమైన పద్ధతిలో ప్రేమించుము. అంతేగాని అతనిని ప్రేమించడం వలన మనకు స్వర్గం లభిస్తుందని, ప్రేమించనిచో నరకం లభిస్తుందనే భయంతో కాకూడదు. ఇవియే కాకుండా ఒకవేళ స్వర్గం నరకం రెండు లేవని ప్రకటించినను అప్పుడు కూడ అతని పట్ల గల ప్రేమలో ఎలాంటి వ్యత్యాసం ఏర్పడకూడదు. ఇలాంటి ప్రేమ ఉన్నప్పుడే అతనిలో ఒక ఆకర్శన కల్గుతుంది. మధ్యలో ఎలాంటి అవరోదాలు ఎదురుకావు."

మరోక చోట ఇలా తెల్పిరి: " దేవుని ప్రాణులతో ఎంతగా వ్యవహరించుమనగా నీవు వారి బంధువుల వలే గోచరించవలెను. ఈ స్థాయి అన్నింటిని మించిన స్థాయి. ఎందుకనగా ఉపకారములో ఒక స్థాయి స్వలాభం ఉండును. ఒకవేళ ఎవరైనా అపకారమును తలపెట్టినచో వెంటనే వారితో నేను నీకు ఫలాన సమయంలో ఫలాన ఉపకారము చేశానని గుర్తుచేసే అవకాశముంటుంది. కాని సహజమైన ప్రేమలో ఏ విధముగానైతే తల్లి తమ శిశువు పట్ల చూపుతుందో అట్టి ప్రేమలో ఎలాంటి స్వలాభం ఉండదు. ఒకవేళ చక్రవర్తి కూడ మీరు మీ పిల్లలను హత మార్చినను మీపై ఎలాంటి చర్య తీసుకోబడదని ప్రకటించినా కూడ ఏ తల్లి కూడ తన పసిపాపను హతమార్చుకోదు. పైగా అట్టి చక్రవర్తిని దూషిస్తుంది. నిజానికి ఆ శిశువు యవ్వనంలోకి అడుగిడిన తరువాత తాను మరణిస్తాననే వాస్తవము కూడ ఆ తల్లికి తెలుసు. అయినా కూడ మాతృత్వ ప్రేమా వలన ఆ తల్లి తన శిశువుని సంరక్షించడంలో ఎలాంటి అశ్రద్ధను కనబర్చదు. అనేక సందర్భాలలో తల్లి దండ్రులు వృద్ధాప్యంనకు చేరుకుంటారు. ఆ వయస్సులో కూడ వారికి సంతానం కల్గినను వారు ఆ సంతానంతో ఎలాంటి ప్రయోజనం పొందలేమని కూడ గ్రహిస్తారు. అయినా కూడ వారు ఎంతో ప్రేమతో వారిని పోషిస్తుంటారు. ఇది ఒక సహజసిద్ధమైన చర్య. ఈ స్థాయికి చేరిన ప్రేమనే ఇయితా ఇజిల్ ఖుర్బాలో సూచించడం జరిగింది. ఇలాంటి ప్రేమయే అల్లాహ్ తాలాపట్ల చూపించాలి. ఉన్నత స్థాయిని పొందాలనే ఆకాంక్ష ఉండకూడదు, అవమానంకు గురి అవుతామనే భయం ఉండకూడదు." (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 181-182, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ ఉపదేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో సూక్ష్మముగా మనకు మన రెండు విధాల హక్కుల చెల్లింపులో ఉన్నత స్థాయిని సాధించు దిశగా దిశానిర్దేశం చేసిరి. అల్లాహ్ తాలా హక్కును చెల్లించు విధానం మరియు అతని పట్ల చూపవలసిన ప్రేమ మరియు అల్ హమ్దు లిల్లాహి యొక్క వాస్తవ అవగాహాన మరియు అల్లాహ్తాలకు కృతజ్ఞతలు తెలుపు విధానాలన్నింటిని మనకు తెలపడం జరిగింది. అదే విధముగా అల్లాహ్ తాలా ప్రాణుల హక్కులను చెల్లించు విధానం, వారితో వ్యవహరించు స్థాయి కూడ నేర్పించిరి. ఈ సూత్రాలే నేడు ప్రపంచంలో నిజమైన సంతోషాలను పండిస్తూ, శాంతికి ఆలయముగా నిలుచునట్లు చేస్తాయి.

మరల ప్రాణుల హక్కులను, అల్లాహ్ తాలాతో ఏర్పచుకోవలసిన సంబంధాలను గూర్చి విపూలీకరిస్తూ ఒక నూతన కోణంలో ఇలా వివరించారు. విషయము ఇంతకు ముందు చెల్పినదే అయినను పదబంధంలో ఒక నూతనత్వం కనిపిస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "దేవుడు మీ నుండి ఏమి కోరుకుంటున్నాడు?. కేవలం మీరు మానవజాతి పట్ల న్యాయముగా వ్యవహరించుము, అంతకు మించి మీకు ఎలాంటి ఉపకారం చేయనివారికి కూడ మీరు ఉపకారం చేయుము. మరొక అడుగు ముందుకు వేస్తూ మీరు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము."

ఇక్కడ సత్కార్యముల ప్రామాణికమును ఏ స్థాయిలో చూపడం జరిగిందో చూడండి. నీపట్ల ఉపకారం తలపెట్టని వారికి కూడ నీవు ఉపకారం తలపెట్టుము. ఇదే ఒక విశ్వాసి లక్ష్యము. ఎవరైనా మీకు సవ్యముగా నడుచుకున్నచో, ఏదేని ఉపకారం మీకు తలపెట్టినచో వారిపట్ల మీరు సద్భావనతో వ్యవహారిస్తారు. కాని ఎవరైతే నీ పట్ల ఉత్తమముగా వ్యవహరించరో వారిపట్ల నీవు ఉత్తతముగా వ్యవహరించడమే అసలైన పుణ్యమనబడును.

మరల వారిట్లు తెల్పిరి: " తల్లులు తమ పిల్లల పట్ల చూపిన విధముగా నీవు దేవుని ప్రాణుల పట్ల వారి రక్తసంబంధీకుల వలే సానుభూతిని చూపించుము. ఎందుకనగా ఉపకారం తలపెట్టుటలో కొంత స్వలాభం అంతర్లీనమై ఉంటుంది. అంతేగాకా ఉపకారం చేయువారు ఏదో ఒక సమయంలో తాను చేసిన ఉపకారమును గుర్తు చేయడం జరుగుతుంది. కాని సహజసిద్ధమైన మాతృత్వ ప్రేమ వలే సత్కార్యము చేయువారు ఎన్నడు ఆ సత్కార్యమును బహిర్గతపరుచరు. కావున సత్కార్యములను ఆచరించు చివరి మరియు ఉన్నతమైన స్థాయి సహజసిద్ధమైన స్థాయి, అది మాతృత్వంతో పోలి ఉండును. ఈ సూక్తిలో కేవలం ప్రాణులను ప్రస్తావించడమే కాకుండా దేవుని గూర్చి కూడ ప్రస్తావించడం జరిగింది. దేవునితో న్యాయముగా వ్యవహరించడమనగా అతని అనుగ్రహాలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ, అతని పూర్తి విధేయుడై ఉండడం. " (ఇక్కడ పై విషయాన్ని మరల ప్రస్తావించడం జరిగింది) " అల్లాహ్ తాలాతో సానుభూతిగా వ్యవహరించడమనగా అతనిని వీక్షిస్తున్నంత నమ్మకాన్ని అతని పట్ల కలిగి ఉండడం. అల్లాహ్ తాలాతో ఇయితా ఇజిల్ ఖుర్బాగా వ్యవహరించడమనగా అతనిని స్వర్గపు ఆకాంక్షతోగాని, నరకపు ఆవేదనతతో గాని ఆరాధించకూడదు. ఒకవేళ స్వర్గం మరియు నరకం లేకున్నను అభిమానం, అనుసరణలో ఎలాంటి వ్యతాస్యం రాకుండా ఆరాధించడం."

(కిస్తిహ్ యే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 30-31)

చిన్న చిన్న విషయాలకే ప్రజలు అల్లాహ్ తాలా మా దుఆలను ఆలకించలేదు, అందుకే ఈ విధముగా జరిగింది, ఈ సమస్య ఏదురైనదని అల్లాహ్ తాలాపై పిర్యాదులు చేస్తూంటారు. అతని అనుగ్రహాలను జ్ఞప్తికి తెచ్చుకోరు. అందుకే ఇక్కడ అతని అనుగ్రహాలను, కృపను జ్ఞప్తికి తెచ్చుకొని, సహజమైన రీతిలో అతనిని ఆరాధించమని తెలుపడం జరిగింది. ఈ ప్రామాణికమును మనము పొందవలెను. దీనిని సాధించిన రోజునే మనము అసలైన సంతోషమును పొందగలము.

అల్లాహ్ తాలా మనపై అనంఖ్యాకముగా ఉపకరించుచున్నాడు. ప్రతిరోజు మనము అసంఖ్యామైన అనుగ్రహాలను పొందుతూనే ఉంటాము. వాటిని గుర్తుచేసుకుంటూ అల్లాహ్ తాలాకు విధేయుడై జీవితమును గడపడం వదిలివేసి, అనేకులు అల్ హమ్దులిల్లాహ్ అని పఠిస్తూ కూడ అతని పట్ల కృతజ్ఞతను చూపించడం లేదు. అనగా ఏదేని లాభం చేకూరినచో అల్ హమ్దు లిల్లాహ్ అని కూడ పలకడం లేదు.

(పేజి 9లో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz